RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 20 జూలై 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:45

## కులగణన కేవలం డేటా కాదు – తెలంగాణ మెగా హెల్త్ చెకప్ : సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, జులై 19)హైదరాబాద్?లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డితో కులగణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమావేశం అయింది.కులగణన కేవలం డేటా కాదు – తెలంగాణ మెగా హెల్త్ చెకప్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు

కులాల వారీగా సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులపై నిపుణుల కమిటీ నివేదిక సిద్ధం చేసింది. కులాల వారీగా వెనకబాటుతనంపై గ్రేడింగ్ ఇండెక్స్ సిద్ధం చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో నిపుణుల కమిటీ ఏర్పాటు అయింది.కులగణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి 300 పేజీల నివేదిక ఇచ్చింది. పాలసీలు, ప్రస్తుత విధానాలు మెరుగుపరిచేందుకు కమిటీ సూచనలు ఇచ్చింది. బీసీల అభ్యున్నతి, సామాజిక సాధికారిత కోసం సిఫార్సులు చేసింది. నిపుణుల కమిటీపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క హాజరయ్యారు.

కులగణనపై ప్రభుత్వానికి 300 పేజీల నివేదిక ఇచ్చిన స్వతంత్ర నిపుణుల కమిటీ

కులగణనపై ప్రభుత్వానికి 300 పేజీల నివేదిక ఇచ్చిన స్వతంత్ర నిపుణుల కమిటీ

బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే రాష్ట్రంలో కులగణన సర్వే విజయవంతంగా నిర్వహించామని సీఎం తెలిపారు. ఇది కేవలం డేటా కాదని, ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్ అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన సర్వే చేశామని, బలహీనవర్గాల అభ్యున్నతికి స్వతంత్ర నిపుణుల కమిటీ నివేదిక ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం చేసేందుకు ఈ నివేదిక ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలపై అధ్యయనం చేయాలని, తేడాలకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా ఉంది
## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం దేనికైనా సిద్ధం

### గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మీడియా సమావేశం మాట్లాడుతూ






**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గత ప్రభుత్వంలో కేటీఆర్ గారు షాడో సీఎం గా వ్యవహరించారు

కేటీఆర్ ఇష్టా రాజ్యంగా మాట్లాడుతున్నారు

నరం లేని నాలుక మాదిరి కేటీఆర్ అహంకారపూరిత మాటలు

ఇంటికి ఇంటికి ఉద్యోగం ,దళిత సీఎం, దళితులకు భూములు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చారు

డబుల్ బెడ్ రూం అంటూ కాలయాపన చేశారు

సీఎం రేవంత్ పెద్ద మనసుతో డబుల్ బెడ్ రూమ్ కట్టిన వాళ్ల కోసం 9 వేల కోట్లు నిధులు కేటాయించాటారు

బిఆర్ ఏస్ పదేళ్ల అరాచక పాలనపై ఓ బుక్ రాసి గడప గడపకు పంచుతా

ఫోన్ ట్యాపింగ్ తో సినీ ,ప్రజా ప్రతినిధులకుటుంబాల్లో చిచ్చుపెట్టారు

యూపీఎస్సి ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన ప్రవలిక విషయంలో గాలి మాటలు ,వెదవలా కేటీఆర్ ప్రవర్తించారు

ప్రవళిక ఆత్మహత్యకు లవ్ ఎఫైర్ అంటూ చిల్లర మాటలు మాట్లాడారు

వైసిపి హయంలో అనేక మంది రాష్ట్రం వదిలివెళ్లారు

ఔలే కేటీఆర్ హైడ్రా ప్రారంభించింది మీరే ..డబుల్ బెడ్ రూంల మోసం చేసింది మీరే

డబ్బులు తీస్కోని మొహం చాటేశారని మహారాష్ట్ర నాయకులు చెప్పారు

ఫోన్ ట్యాపింగ్ తో నా గన్ మెన్లు,కుటుంబ సభ్యులు , హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేశారు

ఓ హిరోయిన్ మీరు ఫాం హౌస్ రాసిస్తామని బహిరంగంగా చెప్పింది

కాంగ్రెస్ ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా ఉంది.. బిఆర్ఎస్ హయంలో ఐఏఎస్,ఐపీఎస్ ల జీవితాలను నాశనం చేశారు

సందీప్ ఝా కలెక్టర్ కి సిరిసిల్ల లో కబ్జా చేసిన భూములు హ్యాండ్ ఓవర్ చేశారు

మర్యాదగా మాట్లాడితే కేటీఆర్ కి అర్థం కావడం లేదు

ఎక్కడికైనా వస్తాం..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండంగా ఉంటాం

ఆంధ్రజ్యోతి మీడియా సంస్థ పేరు మార్చమనడానికి నీ అయ్యా జాగీరా కేటీఆర్?

కేటీఆర్ నీ జీవితంలో సిఎం కావు

మమ్మల్ని రెచ్చగొడితే దాడులు చేస్తాం..తగ్గేది లేదు

కేసిఆర్ హయంలో అన్ని వర్గాలు ఆగం అయ్యాయి

వెయిట్ చేయి..ఆగం కాకు కేటీఆర్..లెక్కలతో సహా వడ్డిస్తాం

కేటీఆర్ పశువులా బిహేవ్ చేస్తున్నాడు

నవీన్ పట్నాయక్, బీహార్ తో ఇతర రాష్ట్ర నాయకులను రాష్ట్రానికి పిలిచి మరీ బురద పూసి వదిలారు

సిరిసిల్ల ప్రజలు చెప్పుతో కొట్టే రోజులు వస్తాయి గుర్తుపెట్టుకో కేటీఆర్

కేటీఆర్ మారువేషంలో ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుస్కో

లీడర్ షిప్ ఎదగవద్దని క్రిమినల్ దామాఖ్ తో వ్యవస్థలోని అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారు

సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని విష ప్రచారం చేయడమే కేటీఆర్ పని

రెడ్ బుక్ అంటున్నావ్ ఏం పీ – – – – కేటీఆర్

ఎక్కువ మాట్లాడితే బావ ,బామ్మర్ధుల బట్టలు విప్పి నడిరోడ్డు మీద నిలబెడతా

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం దేనికైనా సిద్ధం

గుర్తుపెట్టుకో కేటీఆర్, హరీష్ రావు..అవసరమైతే ఇళ్లపై దాడులు చేస్తాం

## హైదరాబాద్ లో భారీ వర్షం

ః హైదరాబాద్, జూలై 19, తెలంగాణలో వరుసగా మూడోరోజు పలు జిల్లాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. హైదరాబాద్ లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఫ్లై ఓవర్ల వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది. హైదరాబాద్‌లో బోయిన్ పల్లి, సికింద్రాబాద్, బేగంపేట, మారేడుపల్లి సహా శనివారం పలుచోట్ల వర్షం కురుస్తోంది. నేడు హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ పరిధిలోనీ బీరంగూడ, ఆర్‌సీ పురం, మియాపూర్, శేరిలింగంపల్లి, చంద్రాయణగుట్ట, హయత్‌నగర్, బాలాపూర్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో చెదురుమదురుగా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం 2:30 తర్వాత నుంచి ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాత్రి సైతం వర్షం కురుస్తుందని నగర వాసులను ఉఊఓఅ అలర్ట్ చేసింది. వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు.నగరంలో వరుసగా మూడో రోజు వరుణుడు ప్రభావం చూపిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ఎండలతో ఇబ్బంది పడిన హైదరాబాద్ వాసులు వర్షాలతో చిల్ అవుతున్నారు. హైదరాబాద్ లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా దిగొచ్చాయి. హైదరాబాద్ లో శనివారం మధ్యాహ్నం వర్షం ప్రారంభమైంది. 40–60 కి.మీ.ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురవనున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు భారీ వర్ష సూచనతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల,నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో తేలికపాటి నుంచి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుంది. గంటకు 40 కి.మీ వేగంతో గాలులతో ఉరుములతో కూడిన వర్షాలు కురవనున్నాయి. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో ఆదివారం సైతం అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

కొత్త గూడా ఫ్లై ఓవర్ పై నడుమలోతు నీరు

భారీ వర్షానికి హైదరాబాద్‌నగరం తడిసి ముద్దైంది. సుమారు మూడు–నాలుగు గంటల పాటు కురిసిన వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లోని కాలనీలు చెరువులను తలపించాయి. కొన్ని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. సుమారు నడుముల లోతు మేర కాలనీల్లోకి నీరు చేరడంతో స్థానిక ప్రజలు, నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా భారీ వర్షానికి నగరంలోని రోడ్లన్నీ జలమయంగా మారాయి. కొత్తగూడ–హాఫీజ్‌పేట్ ఫ్లైఓవర్‌పై ఏకంగా నడుముల్లోతు నీరు చేరుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## బండి సంజయ్, ఈటెల రాజేందర్ మధ్య ముదురుతోన్న వివాదం

### స్ట్రెయిట్ ఫైట్ చేస్తా నీలాగా స్ట్రీట్ ఫైట్ చేయను
### ధీరునితో కొట్లాడుతం తప్ప.. కుట్రగాళ్లతో కొట్లాడేటోళ్లం కాదు.
### కొడుకా బీ కేర్ ఫుల్ అని బండి సంజయ్‌ను హెచ్చరించిన ఈటెల రాజేందర్



హైదరాబాద్(శామీర్‌పేట్) : కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మధ్య వివాదం ముదురుతోంది. ఈటెల వర్గానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనంటూ బండి సంజయ్ పరోక్షంగా హెచ్చరించిన వ్యాఖ్యలపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. శామీర్‌పేట్‌లోని తన నివాసంలో ముఖ్య నేతలతో ఈటెల సమావేశమై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై చర్చించారు. అనంతరం ఈటెల రాజేందర్ బండి సంజయ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందిస్తూ.. బహిరంగంగా మాట్లాడారు.స్ట్రెయిట్ ఫైట్ చేస్తా నీలాగా స్ట్రీట్ ఫైట్ చేయను అని బండి సంజయ్‌ను ఉద్దేశించి ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు. ధీరునితో కొట్లాడుతం తప్ప.. కుట్రగాళ్లతో కొట్లాడేటోళ్లం కాదు. ఈ కుట్రలను, కుతంత్రాలను చేసే వారి సంగతి తేల్చాల్సిన శక్తి ప్రజలకు మాత్రమే ఉంటది. రేపటి గెలుపునకు సంకేతమిచ్చే అడ్డా శామీర్‌పేట అడ్డా. వాడెవడో సైకోనా, శాడిస్టా, మనిషా, పశువా. వాడు ఏ పార్టీలో ఉన్నాడు. వాడు ఎవని అండతో ధైర్యం చేస్తున్నడు. కొడుకా బీ కేర్ ఫుల్ అని బండి సంజయ్‌ను ఈటెల రాజేందర్ హెచ్చరించారు.మేం శత్రువులతో కొట్లాడుతాం. కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునే సంస్కృతి నా రక్తంలో లేదు కొడుకా. ఇవాళ ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, రెచ్చగొడుతున్నారో వారి వివరాలను పైకి పంపించే ప్రయత్నం చేస్తాను. నీ శక్తి ఏంది..? నీ యుక్తి ఏంది..? నీ చరిత్ర ఏంది..? మా చరిత్ర ఏందో తెలుసా..? 2002లో వచ్చాడు ఆ జిల్లాకు. నేను రెండు సార్లు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశాను. రెండుసార్లు జిల్లా మంత్రిగా పని చేశాను. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాల్లేవు. ఒక్క హుజురాబాద్, కమలాపూర్‌కే పరిమితం కాదు బిడ్డా.. కరీంనగర్ జిల్లా మొత్తం నా వెంబడి వచ్చేది. నా చరిత్ర నీకు చాలా తక్కువ తెలుసు కొడుకా అని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.మళ్లీ చెబుతున్నా.. హుజురాబాద్ గడ్డ మీద రేపు ప్రతి ఊరిలో మన వార్డు మెంబర్, నా సర్పంచ్ ఉంటడు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి ఎన్ని ఓట్లు వచ్చాయో ఎంపీకి కూడా అన్ని ఓట్లు వేయించాను. ఈ విషయం ఆయన అంతరాత్మకు తెలుసు. 2014 వరకు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు కలిపే వచ్చాయి. 2019లో ఆనాడు నువ్వు కరీంనగర్ ఎంపీగా గెలిచినా హుజురాబాద్లో టీఆర్ఎస్ పార్టీకి 53 వేలు మెజారిటీ వచ్చింది. కేసీఆర్, వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్లతో కొట్లాడినవాడిని.. బండి సంజయ్ లాంటి వాడితో కొట్లాడితే నా పతార ఏం కావాలి అని ఈటెల రాజేందర్ అన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ లో చేరికలు



జూబ్లీహిల్స్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన మురళి గౌడ్, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ తో పాటు పలువురు brs నాయకులు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ లో చేరిక

కండువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించిన పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కామెంట్స్

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుంది

మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడు

ఏ ఎన్నిక వచ్చినా ఇక నుండి brs ఉనికి ఉండదు...

కాంగ్రెస్ గెలుస్తుంది

కేసీఆర్, కేటిఆర్, కవిత అపపద్దాలు ఆడి ప్రజలను మోసం చేశారు

బనకచర్ల విషయంలో హరీష్ రావు పచ్చి అపద్దాలు ఆడుతున్నారు

హైదరాబాద్ ను ప్రపంచ పటంలో ఉంచేందుకు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు

ప్రజల ఆకాంక్షల మేరకే పాలన జరుగుతుంది

అందుకే కాంగ్రెస్ లో చేరికలు జరుగుతున్నవి

రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శనమే ఈ రోజు

ప్రజాబలం

20 జూలై 2025 ఆదివారం

## ఆఫీస్ లో రొమాన్స్ కల్చర్

ప్రేమ ఎప్పుడు, ఎక్కడ మొదలవుతుందో ఎవరు చెప్పలేరు కరెక్టే. కానీ పెళ్లి తర్వాత కూడా ప్రేమలు పుడుతున్నాయంటూ రీసెంట్ స్టడీ తెలిపింది. అదీ కూడా ఎక్కడో కాదు.. ఆఫీస్?లే అడ్డాగా మారుతున్నాయంటూ షాకింగ్ విషయాలు వెల్లడించింది.ప్రస్తుతం మార్కెట్?లో రొమాంటిక్? రిలేషన్?షిప్స్ అందుబాటులో ఉంటున్నాయి. మార్కెట్?లో ఉన్నాయంటే ఇవేమి కొనుక్కునేవి కాదు. కానీ మార్కెట్?లో దొరికే వస్తువుల్లా మారిపోయాయి రిలేషన్?షిప్స్. ముఖ్యంగా జెన్? జి కిడ్స్ ఈ రిలేషన్? షిప్స్? ట్రెండ్స్?ని బాగా ఫాలో అవుతున్నారు. ప్రతి వ్యక్తితోనూ వారికున్న రిలేషన్?కి విచిత్రమైన పేర్లు పెట్టేసి ట్రెండ్ చేస్తున్నారు. తాజాగా జరిగిన సర్వే ప్రకారం.. ఆఫీసులో పనితో పాటు.. ఉద్యోగులు ప్రేమలో కూడా పడుతున్నారని.. దానికి కూడా కొన్ని కారణాలు ఉన్నాయని తెలిపింది. ఇంతకీ ఆ సర్వే ఏంటి? దానిలోని షాకింగ్ విషయాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రిలేషన్? షిప్స్? అనేవి రోజు రోజుకి కొత్త రంగు పులుముకుంటున్నాయి. ఈ రంగుల ప్రపంచం కోసం స్కూల్, కాలేజీ రోజులకే వెళ్లక్కర్లేదు. ఆఫీసులకు కూడా వెళ్లొచ్చు. ఇది మేము చెప్పేది కాదు.. ఈ అంశంపై నిర్వహించిన అనేక పరిశోధనలు చెప్తున్నాయి. పెళ్లికానీ వారితో పాటు.. వివాహితులు కూడా ఆఫీసుల్లోని తమ సహోద్యోగులతో ప్రేమ వ్యవహారాలు నడిపిస్తున్నారని తేలింది. ఇక్కడ గుర్తించాల్సిన మరో విషయం ఏమిటంటే.. గతంలో ఇతర దేశాల్లో ఈ కల్చర్ ఉండేదని.. ఇప్పుడు ఇండియాలో కూడా ఇది సాధారణంగా మారిపోయిందని తేల్చింది. ఈ సెన్సిటివ్ అంశంపై ఫోర్బ్స్ అడ్వైజర్ 2023-24కు గానూ ఓ సర్వే నిర్వహించింది. దీనిలో భాగంగా వారు 100 మంది ఉద్యోగులలో 60 మంది ఉద్యోగులు ఆఫీసు ప్రేమలో భాగమవుతున్నారంటూ షాకింగ్ విషయాలు తెలిపింది. హైలెట్ ఏంటి అంటే వీరిలో 40 శాతం మంది తమ పార్టనర్?తో కలిసి జీవించలేకపోతున్నామనే రీజన్ చూపించి.. ఆఫీస్ రిలేషన్?లోకి వెళ్తున్నారట. అటు తమ పార్టనర్?తో పాటు.. ఇటు లవ్?లో ఉన్నవారిని మోసం చేస్తూ ప్రేమ బంధాన్ని కొనసాగిస్తున్నట్లు తేలింది. ఫోర్బ్స్ అడ్వైజర్స్ చేసిన ఈ సర్వేలో 2000 మంది ఉద్యోగులు పాల్గొనగా.. వారిలో 61 శాతం మంది ఈ తరహా రిలేషన్?లోకి వెళ్లినట్లు తెలిపారు. 50 శాతం మంది ఉద్యోగులు తమ సహోద్యోగులను ఫ్లర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇండియాలోని పలు నగరాల్లో ఈ ఆఫీస్ ప్రేమలు పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇండియాలో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నగరాల్లో పని చేసే ఉద్యోగుల్లో 20 నుంచి 25 శాతం మంది తమ సహోద్యోగితో రిలేషన్ పెంచుకున్నట్లు తెలిపారు. ఆఫీస్?లో ఈ తరహా రిలేషన్స్ పెరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయట. దానిలో మొదటిది ఏంటి అంటే.. ఆఫీస్ తర్వాత బయటకు వెళ్లి లవ్? లైఫ్?ని వెతుక్కోవడం కష్టమవుతుందట. అంత సమయం ఉండట్లేదు కాబట్టి.. పైగా ఆఫీస్?లోనే ఎక్కువ సమయం ఉంటారు కాబట్టి.. బయటకు వెళ్లే అవసరం లేకుండా అదే ప్రదేశంలో లవ్ లైఫ్?ని ఎంచుకుంటున్నారట. ఈ తరహా ప్రేమను కొనసాగించడం చాలా ఈజీ అని 65 శాతంమంది ఒప్పుకున్నారు.సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ప్రారంభించినప్పుడు ఈ స్నేహం మొదలవుతుందన్నారు. ఈ తరహా రిలేషన్ కొనసాగించేవారు వర్క్?ని పక్కన పెడుతున్నారా అంటే లేదట. ఇంకా త్వరగా తమ టార్గెట్స్?ని కంప్లీట్ చేస్తున్నారట. అప్పుడు తాము ప్రేమించిన వారితో ఎక్కువ సమయం గడపవచ్చని భావిస్తున్నారట. ఈ ఆఫీస్ రిలేషన్ వల్ల కుటుంబంపై కచ్చితంగా ప్రభావం ఉంటుందట. ఎందుకంటే బయట కావాల్సిన రిలీఫ్ దొరికేస్తుంటే ఇంక ఇంట్లో దాని గురించి ఆలోచించట్లేదట. పైగా ఇంటికెళ్తే ఖర్చులు, బాధలు, వంటివే ఎక్కువగా కనిపిస్తాయట. కేవలం తిని, పడుకోవడానికి ఇంటికి వెళ్లేవారు కూడా ఉన్నారు. మరి ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేసే వీలు ఎక్కడ ఉంటుంది. ఈ ఆఫీస్ రిలేషన్స్ వల్ల సొంత ఫ్యామిలీకి దూరమవుతున్నారని గుర్తిస్తే ఈ ట్రెండ్ కాస్త కనుమరుగయ్యే అవకాశముంది. ఇది క్లాసిక్ రిలేషన్?గా చెప్పొచ్చు. ఇద్దరు వ్యక్తులు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటూ లేదా డేటింగ్ చేస్తూ పెళ్లి చేసుకోవాలనుకుంటే దానిని రిలేషన్?షిప్ అంటారు. దీనిలో కమిట్?మెంట్ మేజర్ రోల్ ప్లే చేస్తుంది. అలాగే ఒకరికొకరు ఇచ్చుకున్న ప్రామిస్?లను వర్క్? అవుట్ చేసేందుకు ఇద్దరు ప్రయత్నిస్తూ ఉంటారుఈ రిలేషన్?లో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడతారు. కానీ దానికంటూ ఏమి పేరు పెట్టరు. వీరు డేట్స్?కి వెళ్తారు. రోజంతా చాటింగ్ చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో రొమాన్స్ కూడా చేసుకుంటారు. కానీ ఈ రిలేషన్?ని సీరియస్?గా తీసుకెళ్లరు. పరిస్థితులకు అనుగుణంగా తమ రిలేషన్ కొనసాగిస్తారు. ఈ రిలేషన్?లో ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరిద్దరూ వేరే వాళ్లతో రిలేషన్?ని పెట్టుకున్నా ఎలాంటి గొడవలు లేకుండా యాక్సెప్ట్ చేస్తారు. ఈ రిలేషన్?షిప్?ని కమ్యూనికేషన్?తో, నమ్మకంతో ముందుకు తీసుకెళ్తారు. ఎలాంటి జెలసీ ఉండదు. ప్రేమించుకున్న ఇద్దరు వ్యక్తులు సిటీకి దూరంగా, విదేశాల్లో ఉంటూ తమ ప్రేమను కొనసాగిస్తే దానిని లాంగ్ డిస్టెన్స్ రిలేషన్?షిప్ అంటారు. తమ శారీరక, మానసిక రిలేషన్?ని కాల్స్, మెసేజ్?లు, వీడియో చాట్స్?తో రిప్లేస్ చేస్తారు. వాళ్లు కలిసినప్పుడు ఆ మూమెంట్?ని సెలబ్రేట్? చేసుకుంటారు. ఇద్దరు ప్రేమించుకున్న వ్యక్తులు విడిపోయేంత గొడవపడిన మళ్లీ కలిసి ఉండడాన్ని లవ్ హేట్ రిలేషన్?షిప్ అంటున్నారు. వారిపై ప్రేమను, కోపాన్ని, ఫ్రస్టేషన్?ని కూడా ఒకేలా ఎదుటి వ్యక్తికి చూపిస్తారు. క్రిస్పీగా చెప్పాలంటే వారు ఒకరికొకరు అర్థంకారు. కానీ కలిసే ఉంటారు. విడిపోయి ఉండలేరు. ఆఫీస్ కోసం తర్వగా ఇంటి నుంచి బయల్దేరడం, ఆఫీస్? నుంచి లేట్?గా రావడం వల్ల వారికి ఆఫీస్? అన్ని రకాలుగా సేఫ్ అనిపిస్తుందని తెలిపారు. ఎక్కువ సమయం ఆఫీస్?లోనే గడపడం వల్ల బంధం పెరుగుతుందట. ఆఫీస్? ఒత్తిడిలో వారికి ఈ రిలేషన్ రిలీఫ్?ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే టెక్నాలజీ కూడా వీరి బాండింగ్ పెంచడంలో హెల్ప్ అవుతుందని.. ఇంట్లో ఉన్నా సరే ఆఫీస్ మీటింగ్ అంటూ.. వర్క్ కాల్స్ అంటూ రిలేషన్?ని కంటిన్యూ చేయడం ఈజీ అవుతుందని గుర్తించారు. ఇంట్లో ఉండే సమయం తగ్గిపోవడం వల్ల లవ్ లైఫ్ కూడా తగ్గిపోతుంది. దానివల్ల ఆఫీస్ అఫైర్స్ పెరుగుతున్నాయట. అలాగే ఈఎంఐలు, పిల్లల టెన్షన్, ఇతర ఖర్చులు ఇంటికి వెళ్లాక పూర్తి రిలేషన్?పై ప్రభావం చూపిస్తున్నాయట. అందుకే రిలీఫ్?కోసం ఇంటి బయట రిలేషన్?ని కొనసాగిస్తున్నారట.

# వానాకాలం పంటలకు నీటివిడుదలకు గ్రీన్ సిగ్నల్

**సాగు నీటి అంశంలో రైతాంగం ఇబ్బంది పడకూడదు**
**వర్షాల తీవ్రతను ఎప్పటికప్పుడు సమీక్షించాలి**
**విపత్తు నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి**
**ఆధునిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ**
**ఏరియల్ లిడార్ సర్వే ను త్వరితగతిన పూర్తి చెయ్యాలి**
**నీటిపారుదల శాఖా భూములను పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు**
**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్ వానకాలం పంటలకు సమృద్ధిగా నీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్దంగా నీటిని అందించినందుకు అద్భుతమైన ఫలితాలు సాదించామన్నారు.
వ్యవసాయశాఖాధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసికున్నందునే తెలంగాణా రాష్ట్రం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి యావత్ భారత దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.ఖరీఫ్ పంటకు నీటి విడుదలతో పాటు ఆధునిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్దరణ,నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్ నాథ్,నీటిపారుదల శాఖా సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్, ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు తదితరులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల సి.యి లు,ఎస్.ఇ లు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడూతూ వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలులో పెట్టాలన్నారు. సాగునీటి అంశంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నీటి విడుదల విషయమై నీటిపారుదల శాఖా మొత్తం దృష్టి కేంద్రీకరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలన్నారు. ఈ వర్షాకాలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవిస్తే ఎదురయ్యే పరిణామాల పట్ల ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రధాన అనకట్టాల తో పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలని ఆయన ఆదేశించారు. వర్షా కాలంలో సంభవించే అతి భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు.
అటువంటి విపత్తులు సంభవించిన పక్షంలో మిగిలిన శాఖాలతో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తక్షణమే స్పందిస్తూ నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ చర్యలు చెవుడుతున్నట్లు ఆయన వెల్లడించారు. సుమారు 10 కిలో మీటర్ల దూరం సొరంగమార్గం పనులు పూర్తి చేసేందుకు గాను చర్యలు తీసుకుంటున్నామన్నారు.తెలంగాణా రాష్ట్రానికి జీవనాడిగా మారనున్న ఎస్.ఎల్.బి.సి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపద్యంలో జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భారత భూగర్భ సర్వే సంస్థ(జీ. ఎస్.ఐ)ల సహకారంతో పనులు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. పునరుద్ధరణ పనులలో మునుముందు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేందుకు గాను చేయనున్న ఏరియల్ లిడార్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు ఎన్.జి.ఆర్.ఐ శాస్త్ర వేత్తలతో సమావేశం అయి సర్వేకు సంబంధించిన సాంకేతిక విధానాలను రూపొందించామన్నారు. పునరుద్ధరణ విషయంలో అయ్యో వ్యయం విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. సొరంగం పనులలో అపారమైన అనుభవం కలిగిన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్పల్ సింగ్ ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయన సాంకేతిక అనుభవంతో ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గంతో పాటు ఇతర సొరంగాలను పూ ర్తి చేసేందుకు దోహదపడతారని ఆయన చెప్పారు.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.నీటి సామర్థ్యం పెంపింకందించేందుకు చేపట్టిన పూడిక తీత పనులను మరింత వేగవంతం చేయాలన్నారు.వర్షాకాలంలో సంభవించే అతి భారీ వర్షాలతో ప్రమాదాలకు గురయ్యే వాటిని గుర్తించి అత్యవసరంగా పూడిక తీత పనులు చేపట్టాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతం అవుతున్న నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తో పాటు ఇంజినీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ వంటి సంస్థలకు చెందిన భూముల ఆక్రమణకు గురయ్యాయని అటువంటి ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు.
ప్రత్యేక డ్రైవ్ తో నీటిపారుదల శాఖా భూ ములన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.ఏక్కడికక్కడ పురపాలక సంఘం,పోలీస్ అధికారులను ఈ డ్రైవ్ లో వినియోగించుకుని నీటిపారుదల శాఖా భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. శాఖాపరమైన అంశాన్ని ప్రస్తావిస్తూ పెండింగ్ లో ఉన్న డి.యి ల నుండి ఇ.ఎన్.సి ల వరకు వచ్చే రెండు నెలల్లో ఫించన్ల ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# ఈటెల బరస్ట్...

కరీంనగర్, జూలై 19 ,బీజేపీలో కొత్తగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచందర్‌రావుకు మరో సవాల్ ఎదురైంది. కరీంనగర్ బీజేపీలో ముసలం పుట్టినట్టు కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా కాస్త సైలెంట్‌గా ఉన్న ఈటల రాజేందర్ ఇవాళ కార్యకర్తలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రువుతో కొట్లాడుతామే కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలించుకునే కుట్రలు చేయడం తెలియదని అన్నారు. తనపై తన వర్గంపై సోషల్ మీడియాలో ఓ వ్యక్తి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అన్నింటినీ ఢిల్లీకి పంపే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు.
రేపటి గెలుపునకు షామీర్‌పేట అడ్డగా మారుతుందని ఈటల అన్నారు. తాను బీజేపీలోకి అడుగు పెట్టే వరకు అక్కడ బీజేపీకి కార్యకర్తలే లేరని చెప్పుకొచ్చారు.తాన వచ్చిన తర్వాత గ్రామగ్రామన పార్టీ బలోపేతం అయిందని చెప్పుకొచ్చారు. అలాంటిది తనను కోవర్ట్ అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. “రేపటి గెలుపునకు సంకేతం ఇచ్చే అడ్డా షామీర్‌పేట. దాన్ని పట్టుకొని వాడు ఎవడో వాడు సైకోనా? శాడిస్టా? మనిషా? పశువా? వాడు ఏ పార్టీలో ఉన్నాడు? ఎవరి అండతో ఆ ధైర్యం చేస్తున్నాడు? వాడిని ఏనాలి?. బి కేర్‌ఫుల్ కొ×కా! మేము శత్రువుతో కొట్లాడుతాం కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలిచ్చుకునే సంస్కృతి మా రక్తంలో లేదు. “ అని వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు కూతలు కూస్తున్న వాళ్లకు సమాధాం చెబుతానని ఈటల అన్నారు. ఇలాంటి వారిని పార్టీ అరికడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే ఎవరికి నష్టమే అర్థంచేసుకోవాలని చెప్పారు.”ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, ఏమేమి రెచ్చగొడుతున్నారో, ఏమేమి చేస్తున్నారో మొత్తం పైకి పంపించే ప్రయత్నం చేస్తా. నేను అనుకుంటున్న సంస్కారం ఉందని సభ్యత ఉందని ,ఇట్లాంటి వాటిని అరికడతారని భావిస్తున్నా. అరికట్టకపోతే నష్టపోయేది ఎవరో అర్థం చేసుకోండి. “ అని అన్నారు. ఇలాంటి వాళ్ల చరిత్ర ప్రజలకు బాగా తెలుసనని అన్నారు ఈటల. తన పని తీరు ఏంటో కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. “ఇలాంటి వారిని నివారించకపోతే నష్టం జరిగేది మాకు కాదు.మాకు ఏం తక్కువ ఉంది. అసలు మీరు ఎవరు. అసలు నీ శక్తి ఏంది. నీ యుక్తి ఏంది, నీ చరిత్ర ఏంది, మా చరిత్ర ఏందిరా, నా జిల్లాకి 2002లో వచ్చినా. జిల్లాకి రెండు సార్లు నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశా. నేను రెండుసార్లు మంత్రిగా పని చేసినా. నా అడుగుపడని గ్రామాలు లేవు కరీంనగర్ జిల్లాలో. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉదయం పొయ్యి ముట్టిస్తే రాత్రి 12 గంటల కూడా ఆ పొయ్యి ఆరిపోయేది కాదు. ఒక్క హుజురాబాదు ఒక కమలాపూర్ వచ్చినోళ్ళు కాదు బిడ్డ మొత్తం కరీంనగర్ జిల్లా వచ్చేది. పక్క జిల్లాల ప్రజలు కూడా అప్పుడప్పుడు వచ్చిపోయారు.నేను పోని మండలం ఉంటదా నేను మాట్లాడనటువంటి జాతులు ఉంటాయా మీకు మా చరిత్ర తక్కువ తెలుసు కొ×కా అని విరుచుకుపడ్డారు. ఈటల రాజేందర్ ఎవరిని ఉద్దేశించి మాట్లాడారనే చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జోరుగా సాగుతోంది. కేంద్రమంత్రిని టార్గెట్ చేస్తూనే ఈటల రాజేందర్ ఇలాంటి కామెంట్స్ చేశారని అంటున్నారు. ఈ మధ్య కాలంలో ఆ మంత్రి తనను ఓడించేందుకు హుజూరాబాద్‌లో కుట్ర జరిగిందని ఆరోపించారు. ఈ కామెంట్స్ వైరల్ కావడంతో ఈటల రాజేందర్‌పై ఒత్తిడి పెరిగింది. రాజేందర్ అనుచరులు గత కొన్ని రోజుల నుంచి ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కేందమంత్రిగా ఉన్న వ్యక్తి తమను టార్గెట్ చేసుకొని మాట్లాడుతున్నారని పార్టీలో ఉండాలా బయటకు వెళ్లిపోవాలా చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఇవాళ ఏకంగా ఈటల ఇంటికే అభిమానులు తరలి వచ్చారు. వారిని ఉద్దేశించి మాట్లాడిన ఈటల ఆ మంత్రిపై విమర్శలు చేసినట్టు కనిపిస్తోంది. స్థానికంగా నాయకులను ప్రోత్సహిస్తేనే రేపటికి గెలుపు ఈజీ అవుతుందని అన్నారు. 2002నుంచి తాను అదే నమ్ముతున్నానని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా హుజూరాబాద్‌లోని ప్రతి గ్రామం, మండలంలో తన అనుచరులే పోటీ చేస్తారని విజయం సాధిస్తారని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి, మాజీ మంత్రి మధ్య సాగుతున్న ఈ అంతర్గత కుమ్ములాటను కొత్తగా ఎంపికైన స్టేట్ పార్టీ అధ్యక్షుడు ఎలా డీల్ చేస్తారో అన్న ఆసక్తి బీజేపీలో ఉంది

## రేవంత్ కామెంట్స్ పై కోమటిరెడ్డి ఫైర్

హైదరాబాద్, జూలై 19, తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలకలం సృష్టించారు. మరో పదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి చెప్పుకోవడాన్ని రాజగోపాల్ రెడ్డి తప్పుపట్టారు. ఇదేమీ సొంత వ్యక్తిగత సామ్రాజ్యం కాదని కామెంట్ చేశారు. ఇదే ఇప్పుడు కాంగ్రెస్‌లో చర్చకు దారి తీస్తోంది. ఆయన తనకు తానుగా ఈ కామెంట్స్ చేశారా లేకుంటే ఆయన వెనకాలే ఇంకా ఎవరైనా ఉన్నారా అనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో జరుగుతోంది.నాగర్‌కర్నూలు జిల్లాలో కొల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కామెంట్స్‌ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తప్పుపడుతున్నారు. పాలమూరు బిడ్డ అయిన తాను పదేళ్ల పాటు సీఎంగా ఉంటాననిచెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి. కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు ఇష్టం ఉన్నా లేకపోయినా మరో పదేళ్లు ప్రతిపక్షంలో కూర్చోవాల్సిందేనంటూ చెప్పారు.పదేళ్ల పాటు సీఎం కుర్చీలో ఉంటానంటూ రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ పేపర్‌లో హెడ్‌లైన్స్‌గా వచ్చాయి.దీన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. పేపర్ కటింగ్స్‌ను షేర్ చేస్తూ రేవంత్ కామెంట్స్‌ను ఖండించారు. కాంగ్రెస్‌లో ఇలాంటి విధానాలు ఉండబోవని అన్నారు. తనకు తానుగా రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు సీఎంగా ఉంటానంటూ ప్రకటించుకోవడాన్ని తప్పుపట్టారు. ఆయన ఎక్స్‌లలో ఏమన్నారంటే”రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది.

## రాజకీయ కక్ష్ ఈ కేసు

విజయవాడ జూలై 19, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కాక రేపుతున్న లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి హాజరయ్యారు. ఢిల్లీలో ఉంటూ వచ్చిన ఆయన ఈ ఉదయం గన్నవరం చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా విజయవాడలోని సిట్ ఆఫీస్‌కు చేరుకున్నారు. ప్రస్తుతం సిట్ అధికారులు మిథున్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు లభించిన ఆధారాలు, రికార్డు చేసిన వాంగ్మూలాలు ఆధారంగా మిథున్ రెడ్డిని క్వశ్చన్ చేస్తున్నారు. సిట్ విచారణకు వెళ్లే ముందు వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలను టార్గెట్ చేసుకుంటూ కేసులు పెట్టడం వేధించడం పరిపాటిగా మారిందని అన్నారు. తమకు లొంగిపోయిన వారితో స్టేట్మెంట్‌లను నమోదు చేసి వాటి ఆధారంగా ప్రత్యర్థులను ఇరికించేలా కేసులు ఫైల్ చేసి ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కేసులతో తాము వెనక్కి వెళ్లే పరిస్థితిలేదని కచ్చితంగా న్యాయపరంగా ఎదుర్కొంటామని అన్నారు. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని అందులో తాను కూడా ఉన్నట్టు మిథున్ రెడ్డి వెల్లడించారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా కేవలం ఒకరిద్దరి స్టేట్మెంట్‌లను ఆధారంగా చేసుకొని ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. తన పాత్ర ఉన్నట్టు ఒక్క ఆధారమైనా చూపించాలని సవాల్ చేశారు. తాము తప్పు చేయలేదని అందుకే ధైర్యంగా దర్యాప్తునకు హాజరవుతున్నట్టు వెల్లడించారు. ఎవరెవర్ని జైల్లో వేయాలో నిర్ణయించుకొని దాని ఆధారంగానే కేసులు పెట్టిస్తున్నారని మిథున్ రెడ్డి ఆరోపించారు.

# యాక్టింగ్ సీఎం...

## అసలు ఎప్పుడు 01 ట్రెండింగ్ లో పవన్



విజయవాడ, జూలై 19,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి త్వరలో తన క్యాబినేట్ సహచరులతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పాలన పగ్గాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అప్పగించబోతున్నట్టు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఓ వర్గం వాళ్లు దీన్ని తెగ ప్రచారం నిర్వహించారు. దీనిపై కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో పొత్తులో ఉన్న తెలుగు దేశం, జనసేన మధ్య చీలిక తీసుకురావడానికి వైసీసీకి చెందిన కొంత మంది నేతలు వీటిని వ్యూహాత్మకంగా ప్రచారం చేసారని చెబుతున్నారు. ఇద్దరి మధ్య చిచ్చు రాజేసి అందులో చలిమంటలు కాచుకునే వ్యూహంతోనే ఈ ప్రచారానికి వైసీపీ తెర లేపిందని చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంగా వివిధ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎపుడు తన బాధ్యతలను వేరే వాళ్లకు అప్పగించిన దాఖలాలు లేవు. ఇలా వేరే వాళ్లు ఇంఛార్జ్ ప్రైమ్ మినిష్టర్, ఇంఛార్జ్ ముఖ్యమంత్రులనేవి రాజ్యాంగంలో లేవు.ఒకవేళ ప్రధాని గానీ, ముఖ్యమంత్రి కానీ.. తమకు వీలు లేనపుడు తమకు సంబంధించిన ఫైల్స్ క్లియర్ చేయమని తమ క్యాబినేట్ సహచరుల్లో ఎవరికైనా ఒకరికి బాధ్యతలు అప్పగించవచ్చు. కేవలం గవర్నర్ ను తెలిగిస్తే.. మాత్రమే వేరే వాళ్లకు ఇంఛార్జ్ గవర్నర్ పదవులను అప్పగించడం అనేది రాజ్యాంగంలో ఉంది. ఇక చంద్రబాబు నాయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గానీ.. మాజీ సీఎం కేసీఆర్ కానీ విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు ఎక్కడా ఇంచార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగించిన దాఖలాలు లేవు. అక్కడి నుంచే ఆన్ లైన్ లోనే సమీక్షలు నిర్వహించేవారని గుర్తు చేస్తున్నారు. అయితే ఉప ముఖ్యమంత్రులను గౌరవించడంలో చంద్రబాబే తర్వాతే ఎవరైనా అని టీడీపీ, జనసేన శ్రేణులు చెబుతున్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో చాలా మంత్రి డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా.. వారి ఫోటోలను ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించని దాఖలాలు లేవు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తన ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం ఫోటోలను ఉంచారనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే వైసీపీ నేతల మాత్రం చంద్రబాబు నాయుడు ఏ దిక్కు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవన్ ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం సీఎం అందుబాటులో లేనపుడు తన క్యాబినేట్ లో ఓ మంత్రికి ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించవచ్చు. ఇది పూర్తిగా సీఎం విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ పవన్ కళ్యాణ్ కు బాధ్యతలు అప్పగించాలనుకుంటే చంద్రబాబు ఇంఛార్జ్ సీఎంగా ఆయన్ని నియమించవచ్చు. రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి పదవి లేదు. క్యాబినేట్ పదవిలో భాగంగా ఏర్పడిన పదవి మాత్రమే. అయితే ముఖ్యమంత్రి ఇతర దేశాలకు వెళ్లినపుడు కానీ.. ఆయన ఆరోగ్యం బాగాలేపుడు తన క్యాబినేట్ సహచరులుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.

మరెప్పుడు

పవన్ ఏపీ సీఎం' ఇప్పుడిదే ట్రెండింగ్.. ఏ వెబ్ సైట్ చూసినా.. ఏ సోషల్ మీడియా ఓపెన్ చేసినా పవన్ సీఎం అంటూ హోరెత్తిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లు, కొన్ని మీడియా వెబ్‌సైట్లు "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాత్కాలికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్నారు" అనే ప్రచారాన్ని చేస్తున్నాయి. జనసేన అభిమానులు ఈ వార్తను ఆనందంగా పంచుకుంటూ, "మన కలలు నెరవేరాయి" అంటూ పోస్టులు చేస్తున్నారు. అయితే, ఈ వార్తకు ఉన్న ఆధారాలు ఏమిటి? వాస్తవం ఏమిటి? అసలు ఇది సాధ్యమేనా? అన్నది ప్రశ్న.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ తాత్కాలికంగా సీఎంగా బాధ్యతలు తీసుకోనున్నారంటూ పలు సోషల్ మీడియా ఖాతాలు ప్రచారం ప్రారంభించాయి. కొన్ని యూట్యూబ్ ఛానెల్‌లు దీనిని "బ్రేకింగ్ న్యూస్"గా ప్రసారం చేశాయి. దీని మీదే ఆధారపడి జనసేన అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.ఇది చంద్రబాబు వ్యూహమేనా? లేక ఎవరో మంట పెట్టే ప్రయత్నమా? అన్నది అందరికీ డౌట్ కొడుతోంది. ఈ ప్రచారం గమనిస్తే, ఇది ఒక రాజకీయ మాయాజాలంగా కనిపిస్తోంది. చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో ఆ సమయంలో పవన్‌ను తాత్కాలికంగా సీఎం చేస్తారన్న ఊహాగానాలు వ్యాప్తి చెందడం, టీడీపీ-జనసేన మధ్య అపోహలు కలిగించాలన్న కుట్రగా అనిపిస్తోంది. చంద్రబాబు రాజకీయంగా ఎంత అప్రమత్తుడో అందరికీ తెలిసిందే. గతంలో ఎన్టీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కర్ రావు ఏకంగా సీఎం అయ్యి ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచాడు. దానికి చంద్రబాబే నాడు ప్రధాన సాక్షి కావడంతో బాబు ఇలాంటి ప్రయోగాలు అస్సలు చేయడు. చేయలేదు. నాలుగు రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం బాధ్యతలు ఎవరికీ అప్పగించరు. మరీ ముఖ్యంగా డిప్యూటీ సీఎం అయిన పవన్ కల్యాణ్‌కు అప్పగించడం అసంభవం అనే చెప్పాలి.రాజ్యాంగం ప్రకారం "డిప్యూటీ సీఎం" అనే పదవి కేవలం లాంఛనప్రాయమైనది. దీనికి ప్రత్యేక అధికారాలు ఉండవు. అది ఒక గౌరవ హోదా మాత్రమే. పాలనా వ్యవహారాల్లో డిప్యూటీ సీఎంకు ఏ ప్రత్యేక అధికారం ఉండదు. మంత్రివర్గంలోని ఒక సాధారణ సభ్యుడిగానే ఆయన్ను పరిగణిస్తారు. ఒక సీఎం విదేశీ పర్యటనలలో ఉన్నప్పుడు సాధారణంగా ఏ బాధ్యతను కూడా తాత్కాలికంగా ఇతరులకు అప్పగించరు. ఎందుకంటే బాబు ఎవరినీ నమ్మడు.. అత్యవసర ఫైళ్లను, ముఖ్య నిర్ణయాలను విదేశాల నుంచే పరిశీలించగల సామర్థ్యం చంద్రబాబుకు ఉంది. అంతేకాదు, గతంలో ఎన్నిసార్లు విదేశీ పర్యటనలలో పాల్గొన్నా ఎప్పుడూ ఇన్‌చార్జి సీఎంగా ఎవరినీ నియమించలేదు.ప్రస్తుతం మంత్రివర్గంలో టీడీపీ తరఫున కీలకమైన బాధ్యతలు నారా లోకేష్ చూసుకుంటున్నారు. అయితే ఆయనకు కూడా ఇన్‌చార్జ్ సీఎంగా అవకాశం ఇవ్వలేదు. అలాంటప్పుడు పవన్ కల్యాణ్‌కు ఇస్తారా? అదీ ప్రత్యేక ప్రయోజనం లేకుండా? దీన్ని బట్టి బాబు నమ్మడు.. పవన్ సీఎం కాలేదు అన్నది నిజం..ఈ ప్రచారం వెనుక అసలైన ఉద్దేశ్యం, టీడీపీ-జనసేన మధ్య సున్నిత బంధాన్ని బలహీనపర్చడమే అనిపిస్తుంది. పవన్ కల్యాణ్ అభిమానుల్లో "ఇదిగో మేము కోరుకున్నది నెరవేరింది" అనే భావన కలిగించి, తర్వాత అది నిరాశకు దారితీసేలా, తద్వారా అసహనం పెంచే ప్రయత్నం అయి ఉండవచ్చు.సమాజంలో మారుతున్న ప్రచార పద్ధతుల వలన ఎంతటి అవాస్తవమైన వార్తలైనా హోరెత్తేలా మారాయి. కానీ ప్రజలు, ముఖ్యంగా రాజకీయ విషయాల్లో ఆసక్తి కలిగిన వారు, సంక్షిప్తంగా కాకుండా విశ్లేషణాత్మకంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వార్తపై ఉద్వేగం కన్నా సూక్ష్మ పరిశీలన అవసరం. "వాట్సాప్ విశ్వాసం" కంటే "వాస్తవ విజ్ఞానం" మిన్న.

# 60 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ ప్లాన్

విజయవాడ, జూలై 19,జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది ఇందుకోసం సెప్టంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని. అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా?. అందుకే టీడీపీ తరహాలోనే వచ్చే సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు. నమ్మకమైన, నీతినిజాయితీలున్న వారిని ఇన్ ఛార్జులుగా ఎంపిక చేయడంతో పాటు అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

# అచ్చెన్నకు వరుస కష్టాలు

శ్రీకాకుళం, జూలై 19, కింజారపు కుటుంబం అంటే సిక్కోలు జిల్లాలో తిరుగులేదు. ఇప్పుడు ఆ కుటుంబం నుంచి ఒకరు రాష్ట్రమంత్రిగా, మరొకరు కేంద్ర మంత్రిగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా కింజారపు రామ్మోహన్ నాయుడు పౌరవిమానయాన శాఖను చేపట్టారు. యువకుడు కావడంతో ఆయనకు ఢిల్లీలో చంద్రబాబు కీలక బాధ్యతలను అప్పగించారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయిన రామ్మోహన్ నాయుడు మంచి పేరు సంపాదించుకున్నాడు. అయితే ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం ఘటనతో కొంత ఇబ్బంది పడినా ఆయన పనితీరు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవు. రామ్మోహన్ నాయుడుకు తెలుగుదేశం పార్టీలోనూ మంచి ప్రయారిటీ లభిస్తుంది...సైకిల్ తో సమానంగా వ్యవసాయశాఖ కావడంతో... అయితే ఇదే సమయంలో రామ్మోహన్ నాయుడు బాబాయి అచ్చెన్నాయుడు మాత్రం మంత్రిపదవిలో ఉన్నా ఆనందం మాత్రం లేదు. అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండటమే ఇందుకు కారణం. అందరు మంత్రులదీ ఒక ఎత్తు. అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయ శాఖ మరొక ఎత్తు. నిరంతరం ఏదో ఒక సమస్య అచ్చెన్నాయుడును శాఖాపరంగా వెంటాడుతూనే ఉంది. ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయి. క్షణం తీరిక లేకపోయినా ఏదో ఒక సమస్య మెడకు వచ్చి చుట్టుకుంటుంది. ఒక సమస్య నుంచి బయటపడ్డామని భావించే లోపు మరొక సమస్య వచ్చి పడుతుండటంతో అచ్చెన్నాయుడుకు ఊపిరిసలపకుండా చేస్తున్నాయనే చెప్పాలి. సహజంగా హోం మంత్రికి కొన్ని ఇబ్బందులుంటాయి. కానీ అదేమి విచిత్రమో కానీ ఈ ఏడాదికాలంలోనే వ్యవసాయ శాఖ మంత్రికి వచ్చినన్ని కష్టాలు ఏ శాఖకు రాలేదంటే అది అచ్చెన్న దురదృష్టమేనని సొంత పార్టీ నేతలే అంటున్నారు. వ్యవసాయ శాఖలో మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు పనితీరుపైన కూడా ఇవి ప్రభావం చూపే అవకాశముందంటున్నారు. పొగాకు, మిర్చి, మామిడి పంటలకు సరైన గిట్టుబాటు రాకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. దీంతో విపక్షనేత వైఎస్ జగన్ మూడు చోట్లకు మిర్చి రైతులను గుంటూరులోనూ, పొగాకు రైతులను పొదిలిలోనూ, మామిడి రైతులను చిత్తూరులోనూ పరామర్శించారు. దిగుబడి ఈ ఏడాది ఎక్కువ కావడంతో గిట్టుబాటు ధరలు లభించడం లేదని ప్రభుత్వం చెబుతోంది.ఢిల్లీ చేరుకున్న సిట్ టీం ఖరీఫ్ ప్రారంభం కావడంతో... ఖరీఫ్ సాగు ప్రారంభమయిన నేపథ్యంలో రైతులు అన్ని పంటలను వేశారు. దీనికి తోడు నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించినా వానలు కూడా పడకపోవడంతో సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసిన పంటలు కూడా నీరు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది.దీంతో పాటు యూరియా దొరక్క రైతులు రోడ్డెక్కుతున్నారు. యూరియా కొరత కారణంగా రైతులు రైతుసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరొకవైపు అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా జమ కాకపోవడంతో మొత్తం మీద అచ్చెన్న శాఖ అస్తవ్యస్థంగా మారిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జి

విశాఖపట్టణం, జూలై 19, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రోజుల తరబడి చూసి ఎంజాయ్ చేసే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటోంది. అలాంటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో వైజాగ్‌లో గ్లాస్ వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఆగస్టు 15 నాటికి పర్యాటకులకు కొత్త అనుభూతిని మిగల్చేందుకు సిద్ధమవుతోంది టూరిజం డిపార్టమెంట్. వైజాగ్ అంటే అందమైన బీచ్ మొదట గుర్తుకు వస్తుంది. తర్వాత కైలాసగిరి ఇలా ప్రతి ప్రదేశం మనల్ని మైమరిచిపోయేలా చేస్తాయి. ఇప్పుడు మరో స్పెషల్ అట్రాక్షన్ ఇందులో చేరింది. కైలాసగిరిలో ఏర్పాటు అవుతున్న గాజు వంతెన విశాఖకు మరింత హంగును తీసుకురానుంది. విశాఖపట్నం వెళ్లిన వాళ్లు బీచ్, కైలాసగిరికి వెళ్లిరాకుండా వారి టూర్ కంప్లీట్ కాదు. అందుకే ఆ ఆసక్తిని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా గ్లాస్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కైలాసగిరి హిల్‌టాప్ అంటే టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. దీని పొడవు సుమారు 50 మీటర్లు ఉంటుంది. అంటే 167 అడుగులు అన్నమాట. పూర్తిగా పారదర్శక గాజుతో కూడిన కాంటిలివర్ టెక్నాలజీ ఆధారంగా నిర్మిస్తున్నారు. ఇది పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పెద్ద గాజు వంతెనగా రికార్డు సృష్టించబోతోంది. దీని కోసం ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీనికి మరిన్ని డ్వెంచ్‌లను జోడించేందుకు మరో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నారు.ది పూర్తి అయితే దీనిపై నడిచి విశాఖ అందాలను చూడొచ్చు. పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతపరంగా కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై ఒకసారి 40 మంది వరకు నడవచ్చు. ఈ బ్రిడ్జిపై నడుస్తూ సముద్రతీరం, బీచ్‌లైనింగ్, హర్షవర్ధన గిరి, సిటీని చూడవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. బిల్డింగ్ కోడ్, టెన్షన్ టెస్ట్, హైటెక్ బోల్టింగ్ వంటివి అమలు చేస్తున్నారు.

సాహసోపేతమైన గేమ్స్ ఇష్టపడే వాళ్లకు జిప్‌లైన్, స్కైసైక్లింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. జిప్ లైన్ 150 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి అనుబంధంగానే స్కైసైక్లింగ్ రెడీ అవుతుంది. గత ఏడాది నవంబర్‌లో పనులు మొదలు అయ్యాయి. ఈ వేసవికి అందుబాటులోకి తీసుకురావాలని చూశారు. కానీ అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ఇప్పుడు ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి నగర ప్రజలకు పర్యాటకులకు అందివ్వాలని చూస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్

విజయవాడ, జూలై 19, ఏపీ సర్కార్ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా వివిధ రకాల డ్రోన్ సేవలను అందిచనుంది. వ్యవసాయం,న్యా, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ సేవలు ఉపయోగపడనున్నాయి.టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం,న్యా, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది.డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు.డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# ట్రాఫిక్ కష్టాలకు ఏఐ చెక్

విశాఖపట్టణం, జూలై 19, విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే 'సారథి' వ్యవస్థను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. ముఖ్యమైన కూడళ్లలో దీనిని పరిశీలించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ఉల్లంఘనలు తగ్గించడంలో సహాయపడుతుందిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. అదేనండీ కృత్రిమ మేధ. మనిషి మెదడు నుంచి ఉద్భవించిన గొప్ప ఆలోచన.. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఏఐతో కూడా లాభాలతో పాటే నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెప్తుంటారు. నష్టాల సంగతి పక్కనబెడితే ఏఐ సాయంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సరికొత్త ఆలోచన చేస్తోంది. విశాఖపట్నంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే (సిస్టమేటిక్ ఆగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) సింపుల్‌గా చెప్పాలంటే సారథి అనే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని ప్రారంభించినట్లు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది.ట్రాఫిక్ పోలీసుల సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా ఈ సారథిని జీవీఎంసీ అమలు చేయనుంది. ఐదు ప్రైవేట్ టెక్ కంపెనీల సాయంతో ముఖ్యమైన కూడళ్ల వద్ద సారథి విధానాన్ని పరీక్షించనున్నారు. ఏఐతో పనిచేసే సారథి వ్యవస్థలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్, రెడ్ లైట్ వయెలేషన్ డిటెక్షన్, ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ వంటి సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక నెల పాటు విశాఖలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ట్రాఫిక్ రాకపోకల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు తగ్గించడం, టెక్నాలజీ సాయంతో స్మార్ట్ గవర్నెన్స్ అందించడం ఈ సారథి ముఖ్య ఉద్దేశాలని జీవీఎంసీ వెల్లడించింది. నెల రోజుల పరిశీలన తర్వాత.. వివిధ అంశాలపై నివేదిక తయారు చేసి.. ఆ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారు.మరోవైపు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పారిశుద్ధ్య పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికుల పనితీరును ప్రతి ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని.. ప్రతి క్లాప్ వాహనం మూడు ట్రిప్పులు వేయడం తప్పనిసరని స్పష్టం చేశారు. చెత్త సేకరణ సమయంలో మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని.. కంపాక్టర్ బిన్ల స్థానాలు మారుస్తూ ఉండాలని ఆదేశించారు

# ఉత్తరాఖండ్ లో భూకంపం

ఉత్తరాఖండ్ లోని చమేలిలో అర్ధరాత్రి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై భూకంప తీవ్రత 3.3గా నమోదైంది. మయన్మార్లోనూ భూప్రకంపనలు రాగా.. తీవ్రత 3.7గా నమోదైంది. అఫ్ఘనిస్తాన్లోనూ వరుస భూ ప్రకంపనలు సంభవించాయి. వరుసగా మూడు సార్లు భూమి కంపించింది. భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది.

# ఏ క్షణంలోనైనా అరెస్ట్

తిరుపతి, జూలై 19,ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ లో రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిధున్ రెడ్డి అరెస్ట్ కు రంగం సిద్ధమయింది. సిట్ అధికారులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నట్లు సమాచారం. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిధున్ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు. మద్యం కుంభకోణంలో సంపాదించిన సొమ్మును మిధున్ రెడ్డికి సంబంధించిన కంపెనీలకు మళ్లించారని సిట్ అధికారుల విచారణలో వెల్లడయింది. ఈ నేపథ్యంలోనే గతంలో మిధున్ రెడ్డిని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం అధికారులు విచారించారు. అయితే ఏపీ లిక్కర్ స్కామ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావించిన రాజ్ కేసిరెడ్డితో పాటు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలతో పాటు మరో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఈ కేసులో ఇంకా ఛార్జిషీట్ కూడా దాఖలు చేయలేదు. అయితే మిధున్ రెడ్డి ప్రమేయం ఈ కేసులో ఉందని సిట్ అధికారులు గట్టిగా చెబుతున్నారు. ఆయనను అరెస్ట్ చేయాలనుకుంటున్నట్లు ప్రచారం జరగడంతో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు నిరాకరించడంతో మిధున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.అయితే సుప్రీంకోర్టులోనూ వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డికి చుక్కెదురయింది. ముందస్తు బెయిల్ పిటీషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అరెస్ట్ చేయకుండా ఈ కేసులో ఛార్జిషీటు ఎలా దాఖలు చేస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. మిధున్ రెడ్డి తరుపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలను వినిపించారు. అది రాజకీయ కుట్రలో భాగంగానే ఈ కేసులు పెట్టిందన్నారు. సిట్ విచారణకు హాజరైన మిధున్ రెడ్డి విచారణకు సహకరిస్తున్నారని పేర్కొంది. అయితే వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం మిధున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ ను కొట్టివేసింది. దీంతో మిధున్ రెడ్డి తాను అరెస్ట్ కాకుండా ఉండేందుకు చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో మిధున్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీలో ఉన్న మిధున్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి ఇప్పటికే సిట్ కు సంబంధించిన అధికారుల బృందం బయలుదేరి వెళ్లినట్లు తెలిసింది. సుప్రీంకోర్టులో వచ్చే తీర్పును అనుసరించి తర్వాత చర్యలకు సిద్ధమవ్వాలని భావించి ముందుగానే సిట్ అధికారులు ఢిల్లీకి చేరుకున్నట్లు తెలిసింది. మిధున్ రెడ్డి బెయిల్ పిటీషన ను కొట్టివేయడంతో ఏ క్షణంలోనైనా మిధున్ రెడ్డి అరెస్ట్ అవుతారన్న ప్రచారం జరుగుతుంది. అయితే మిధున్ రెడ్డి వద్ద కూడా మరో ఆప్షన్ లేదు. ఆయన పై ఇప్పటికే ఏపీ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దీంతో ఏ క్షణంలోనైనా మిధున్ రెడ్డి అరెస్ట్ అవుతారన్న ప్రచారం మాత్రం జోరుగా జరుగుతుంది. అయితే సిట్టింగ్ ఎంపీ కావడంతో ముందుగా లోక్ సభ స్పీకర్ అనుమతి తీసుకుని తర్వాత అదుపులోకి తీసుకునే అవకాశముందని అంటున్నారు.

49 మంది నిందితుల్లో 11 మంది అరెస్ట్

జగన్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్ జరిగిందని కూటమి నేతలు మొదటి నుంచి ఆరోపణలు చేస్తూ వచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్కామ్‌పై ప్రత్యేక సిట్ వేసి దర్యాప్తు చేపట్టారు. ఆ సిట్ చాలా మంది అధికారులు లిక్కర్ వ్యాపారులు, వైసీపీ నేతలు, వారికి సహకరించిన వారిని ప్రశ్నించింది. కొందర్ని అరెస్టు కూడా చేసింది. ఇందులో వైసీపీ సానుభూతిపరులతోపాటు మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. మొత్తంగా ఈ కేసులో నిందితులుగా 49 మందిని చేర్చితే 11 మందిని అరెస్టు చేసింది. ఈ లిస్టు మరింతగా పెరిగే అవకాశం ఉందని సమాచారం.

లిక్కర్‌స్కామ్‌లో నిందితుల జాబితా

o1. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి(రాజ్ కసిరెడ్డి)
o2. దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి
o3. దొడ్డ వెంకట సత్య ప్రసాద్
o4. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి
o5. మాజీ ఎంపీ వి.విజయ సాయిరెడ్డి
o6. సజ్జల శ్రీధర్ రెడ్డి
o7. ముప్పిడి అవినాష్ రెడ్డి
o8. బూనెటి చాణక్య
o9. తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి
o10. ৷ాఖ. సైఫ్ అహ్మద్
o11. ఓల్విక్ మల్టీవెంచర్ ప్రైవేట్ లిమిటెడ్, ముంబయి, మహారాష్ట్ర
o12. క్రిపాటి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మహారాష్ట్ర
o13. నైస్నా మల్టీవెంచర్ ప్రైవేట్ లిమిటెడ్, ముంబయి, మహారాష్ట్ర
o14. ట్రిఫర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, ముంబయి, మహారాష్ట్ర
o15. చిఎచీచి ఎంటర్‌ప్రైజెస్, ముంబయి, మహారాష్ట్ర
o16. డికార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, తిరుపతి
o17. టెక్కర్ ఎక్స్‌పోర్ట్స్ ఒ ఇంపోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్
o18. దీపక్ ఎంటర్‌ప్రైజెస్, ముంబయి, మహారాష్ట్ర
o19. విశాల్ ఎంటర్‌ప్రైజెస్, ఓఏ మార్కెట్, మహారాష్ట్ర
o20. లావిష్ ఎంటర్‌ప్రైజెస్, ఢిల్లీ
o21. కీరాజ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మహారాష్ట్ర
o22. అగ్రోయో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ
o23. ఈజీలోడ్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఢిల్లీ
o24. బాలాజీ ట్రేడింగ్, బెంగళూరు
o25. అదాన్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్
o26. లీలా డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి
o27. న్యూ మోంట్ గోల్డ్ అండ్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్, మహారాష్ట్ర
o28. రుచిత జ్యువెలర్స్, మహారాష్ట్ర
o29. మలిష్కా గోల్డ్ అండ్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్, ముంబయి, మహారాష్ట్ర
o30పైలా దిలీప్.
o31ధనుంజయ రెడ్డి,
o32 కృష్ణ మోహన్ రెడ్డి
o 33 బాలాజీ గోవిందప్ప.
o4 వెంకటేష్ నాయుడు.
o35 బాలాజీ కుమార్.
o36 నవీన్ కుమార్.
o37 హరీష్.
o38 చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
o 39 చెవిరెడ్డి మోహిత్ రెడ్డి.
o 40 వరుణ్ పురుషోత్తం

అరెస్టయిన వారు 11 మంది.

o1. కసిరెడ్డి రాజశేఖర్
o6. సజ్జల శ్రీధర్ రెడ్డి
o8. బూనెటి చాణక్య
o30 పైలా దిలీప్.
o31ధనుంజయ రెడ్డి,
o32 కృష్ణ మోహన్ రెడ్డి
o 33 బాలాజీ గోవిందప్ప.
o4 వెంకటేష్ నాయుడు.
o35 బాలాజీ కుమార్.
o36 నవీన్ కుమార్.
o38 చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

# కరోనా కాలంలో బీజేపీ ఆర్థిక క్రమశిక్షణ

హైదరాబాద్, జూలై 19, దేశంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక 2014 నుంచి 2024 వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. రెండు కూటముల పదేళ్ల పాలన సరిపోల్చాల్సిన సమయం ఇదే. ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలియాల్సిన, తెలుసుకోవాల్సిన అసవరం కూడా ఉంది. కాంగ్రెస్ విధానాలు సామాజిక సంక్షేమం, మైనారిటీ హక్కులు, సమ్మిళిత ఆర్థిక విధానాలు, మైనారిటీలు, పట్టణ మేధావులు, గ్రామీణ ఓటర్లపై ఆధారపడి ఉంది. బీజేపీ విధానాలు హిందుత్వ, మార్కెట్?ఆధారిత ఆర్థిక సంస్కరణలు, జాతీయ భద్రతపై ఉన్నాయి.2004?2014 మధ్య కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జీడీపీలో 94% వృద్ధిని సాధించగా, 2014?2024 మధ్య బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో జీడీపీ 77% పెరిగింది. జీడీపీ లెక్కింపు విధానంలో మార్పులు బీజేపీ హయాంలో సంభవించినప్పటికీ, కాంగ్రెస్ కాలంలో ఆర్థిక వృద్ధి గణనీయంగా ఎక్కువగా ఉంది. తలసరి ఆదాయంలో కాంగ్రెస్ పాలనలో 69% వృద్ధి నమోదైంది, అయితే బీజేపీ హయాంలో ఇది 60% మాత్రమే. ప్రపంచంలో 195 దేశాల్లో భారత్ తలసరి జీడీపీ ప్రకారం 136వ స్థానంలో ఉండటం దేశంలో ఆర్థిక అసమానతలను సూచిస్తుంది.స్టాక్ మార్కెట్ సూచిక అయిన సెన్సెక్స్ 2004?2014 మధ్య 300% పెరిగింది, బీజేపీ పాలనలో (2014?2024) 229% వృద్ధి నమోదైంది. కాంగ్రెస్ కాలంలో స్టాక్ మార్కెట్ బలమైన పనితీరును కనబరిచింది.కాంగ్రెస్ పాలనలో ఎగుమతులు 273% పెరగగా, బీజేపీ హయాంలో కేవలం 76% వృద్ధి కనిపించింది. విదేశీ పెట్టుబడుల విషయంలో కూడా కాంగ్రెస్ పాలనలో 646% వృద్ధి సాధించగా, బీజేపీ కాలంలో 79% మాత్రమే పెరిగింది. ద్విచక్రవాహనాల అమ్మకాలు కాంగ్రెస్ హయాంలో 158% పెరగగా, బీజేపీ పాలనలో 23% మాత్రమే పెరిగాయి. అదేవిధంగా, కార్ల అమ్మకాలు కాంగ్రెస్ కాలంలో 145% వృద్ధి చెందగా, బీజేపీ హయాంలో 65% పెరిగాయి.ప్రభుత్వ అప్పు కాంగ్రెస్ పాలనలో 217% పెరగగా, బీజేపీ హయాంలో 189% వృద్ధి నమోదైంది, ఇది కొంతమేర ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. అయితే, బీజేపీ పన్నులు పెంచడం, ఖర్చులు పెంచడం వంటి విధానాలు ఆర్థిక ప్రగతిని కొంతమేర పరిమితం చేశాయి.మోదీ “మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నెన్స్” అనే నినాదంతో అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎస్‌బీఐ, బీఎస్‌ఎన్‌ఎల్ వంటి సంస్థలకు ప్రత్యేక సాయం అందించడం, సోషలిస్టు ఆంక్షలు విధించడం వంటి చర్యలు ఆర్థిక సంస్కరణలకు అడ్డంకిగా నిలిచాయి. హిందుత్వ ఎజెండాపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి లక్ష్యాల్లో బీజేపీ విఫలమైందనే విమర్శలు ఉన్నాయి.

# జ్యోతిలక్ష్మి ఎంత చేసిందో తెలుసా

సిమ్లా, జూలై 19,సంసార జీవితాన్ని వద్దనుకున్నారు. ఉప్పుకారాన్ని దూరం పెట్టారు. మమకారాన్ని కాదనుకున్నారు. ఒంటికి వేరే దుస్తులను ధరించి.. వారి బతుకేదో వారు బతుకుతున్నారు. దేవుడి సేవలో తరిస్తున్నారు. సంసారం వద్దని.. సన్యాసముద్దని జీవిస్తున్నారు. కానీ అలాంటి వారి జీవితంలోకి జ్యోతిలక్ష్మి లాగా వచ్చింది. కనిపించి కనిపించినట్టు.. చూపించి చూపించినట్టు రెచ్చగొట్టింది. ఇంకేముంది ఇన్నాళ్లపాటు దూరమైనది దగ్గరికి రావడంతో వారిలో ఏవో కోరికలు కలిగాయి. ఇక్కడే థ్రిల్లర్ సినిమాను మించిన ట్విస్ట్ చోటుచేసుకుంది.బౌద్ధ సన్యాసులను లక్ష్యంగా చేసుకుని ఓ యువతి వలపు వల విసిరింది. తన చేతలతో, చూపులతో రెచ్చగొట్టింది.. దీంతో ఇన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న వారి లో “ మగతనం” ఒక్కసారిగా బుసలు కొట్టింది. ఆడ తోడు కోసం తహతహలాడింది. వారిలో ఆత్రుతను పెంచిన ఆ యువతి అసలు కథ మొదలుపెట్టింది.. ప్రతిరోజు వారి దగ్గరికి రావడం.. రకరకాల మాటలు చెప్పడం.. రెచ్చగొట్టే చేష్టలకు పాల్పడడంతో వారు తట్టుకోలేకపోయారు. ఆ సుఖం ఎప్పుడెప్పుడా అని తాపత్రయపడ్డారు. వారి తొందరను అర్థం చేసుకున్న ఆమె మరింత ఉద్రేక పరిచింది. దీంతో తట్టుకోవడం వారి వల్లకాలేదు. ఇదే అదునుగా ఆమె తన అసలు రూపాన్ని ప్రదర్శించింది. వారితో అత్యంత సన్నిహితంగా ఉండటం మొదలుపెట్టింది. వాటన్నిటిని వీడియోలు తీసింది. ఫోటోలు కూడా తీసింది. ఆ తర్వాత వాటిని అందరికి చూపిస్తానంటూ బెదిరించడం మొదలుపెట్టింది. ఇలా తొమ్మిది మంది సన్యాసులను సన్నాసులను చేసింది. 102 కోట్లు వసూలు చేసింది.. ఆమె దెబ్బకు ఒక వ్యక్తి సన్యాసం కూడా వదిలిపెట్టాడు.ఈ విషయం అక్కడ పోలీసులకు తెలిసింది.. పోలీసులు అత్యంత గోప్యంగా దర్యాప్తు మొదలు పెట్టారు. ఆమె బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఈ విషయాలు బయటకు రాకుండా ఉండడానికి పోలీసులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మిస్ గోల్ఫ్ పేరుతో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా.. అనే కోణంలో పోలీసులు వివరాల సేకరిస్తున్నారు..” ఈ ప్రాంతంలో బౌద్ధ సన్యాసులు ఎక్కువగా ఉంటారు. వారు ధ్యానం లోనే మునిగి తేలుతూ ఉంటారు. వాడి దగ్గర ఇంత డబ్బు ఎక్కడిది అనేది అర్థం కావడం లేదు. ఎవరైనా ఇచ్చారా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. ఆమె 102 కోట్లు వసూలు చేయడం మాక్కూడాగ్ర్భ్భాంతిని కలిగిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో ఇంకా చాలా వివరాలు రాబట్టాల్సి ఉంది.. ప్రస్తుతానికి ఆమెను విచారిస్తున్నాం. బాధితుల నుంచి వివరాలు సేకరించాం. ఆమె వద్ద ఉన్న ఫోటోలను, వీడియోలను కూడా స్వాధీనం చేసుకున్నామని” పోలీసులు చెబుతున్నారు.

# శృంగారం కాదంటే భార్యకు విడాకులు ఇవ్వొచ్చు

ముంబై, జూలై 19, (న్యూస్ పల్స్) : భార్య శృంగారానికి అంగీకరించకపోతే విడాకులు ఇవ్వొచ్చని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే కారణంతో విడాకుల కోసం పిటిషన్ వేసిన ఓ వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింద భర్తతో శారీరక సంబంధాన్ని తిరస్కరించడం , అతనికి వివాహేతర సంబంధం ఉందని అనుమానించడం క్రూరత్వానికి సమానమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. విడాకులు ఇచ్చేందుకు ఇది కూడా ఒక కారణం అని తెలిపింది. కుటుంబ కోర్టు విడాకుల ఉత్తర్వును సవాలు చేస్తూ ఒక మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసి పుచ్చింది. జస్టిస్ రేవతి మోహితే , నీలా గోఖలేలతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆ మహిళ ప్రవర్తనను ఆమె భర్తపై “క్రూరత్వం”గా భావించవచ్చని పేర్కొంది. విడాకుల కోసం వ్యక్తి అభ్యర్థనను అనుమతిస్తూ కుటుంబ కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. దీన్ని కొట్టివేయడంతో పాటు తనకు నెలవారీ రూ. లక్ష భరణం చెల్లించాలని ఇప్పించాలని కోర్టులో మహిళ వాదించింది. ఈ జంట 2013లో వివాహం చేసుకున్నా. కానీ డిసెంబర్ 2014లో విడివిడిగా జీవించడం ప్రారంభించారు. 2015లో, ఆ వ్యక్తి క్రూరత్వం కారణంగా విడాకులు కోరుతూ పూణేలోని కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కుటుంబ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఆ మహిళ తన పిటిషన్‌లో తన అత్తమామలు తనను వేధించారని ఆరోపించింది. అయితే తనకు తన భర్తపై ప్రేమ ఉందని, అందుకే వివాహం ముగియాలని కోరుకోవడం లేదని పేర్కొంది.కానీ శారీరక సాన్నిహిత్యాన్ని తిరస్కరించడం, వివాహేతర సంబంధాలు కలిగి ఉన్నాడని అనుమానించడం, తన కుటుంబం, స్నేహితులు, ఉద్యోగుల ముందు తనను ఇబ్బంది పెట్టడం ద్వారా మానసిక వేదనకు గురిచేయడం వంటి అనేక కారణాల వల్ల తాను క్రూరత్వాన్ని అనుభవించానని ఆ వ్యక్తి కోర్టుకు తెలిపారు. భర్తకు ప్రత్యేక వైకల్యం ఉన్న సోదరి ఉంది. ఆ మహిళ ఉదాసీనంగా కూడా అతనికి , అతని కుటుంబ సభ్యులకు బాధను కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. మహిళ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు, దంపతుల మధ్య వివాహం చెడిపోయిందని, సరిదిద్దుకునే అవకాశం లేకుండానే విచ్ఛిన్నమైందని పేర్కొంది. విడాకులు మంజూరు చేస్తూ కుటుంబ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

# మామిడి రైతులకు రూ.260కోట్లు

తిరుపతి, జూలై 19, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మామిడి రైతులకు శుభవార్త అందించారు. తోటాపురి మామిడి మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం ఆదేశాల మేరకు మామిడి రైతుల సంక్షేమం కోసం రూ. 260 కోట్లను విడుదల చేసింది.ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తోటాపురి మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేయనున్నాయి. దీనికి గాను రోజుకు రూ. 4 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. ఈ నిర్ణయం మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో నష్టపోయిన రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో వేలాది మంది రైతులు ఈ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందనున్నారు.రైతులకు అందే సబ్సిడీ నిధులను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రైతులు తమ ఖాతాల వివరాలను తనిఖీ చేసుకోవాలని అధికారులు సూచించారు. మద్దతు ధరతో పాటు ఈ ప్రత్యక్ష నిధుల జమతో రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ధరల స్థిరీకరణ పథకం కింద పూర్తి మద్దతు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రైతుల నష్టాలను నివారించేందుకు కేంద్రంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి.రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, తోటాపురి మామిడి కొనుగోళ్లు ఆగస్టు 2025 వరకు కొనసాగుతాయి. ప్రాసెసింగ్ సంస్థలు కనీసం రూ. 8 నుంచి రూ. 12 వరకు మద్దతు ధరగా చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. దీనివల్ల రైతులకు మరింత మెరుగైన ఆదాయం లభించనుంది.ఈ నిర్ణయంతో రైతులకు పెద్ద ఊరటనిచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ, ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గేమ్ ఛేంజర్ గా రింగ్ రైలు

హైదరాబాద్, జూలై 19, కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక.. రహదారులు, రైలు మార్గాల విస్తరణ, రవాణా సౌకర్యం మెరుగుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అనేక జాతీయ రహదారులు నిర్మించారు. ఇంకా నిర్మాణలో అనేక రహదారులు ఉన్నాయి. ఇక రైలు మార్గాల విస్తరణ కూడా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణలో కూడా రహదారులు, రైలు మార్గాల విస్తరణ జరుగుతోంది. తాజాగా. హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించే ప్రాజెక్టు, దేశంలోనే మొట్టమొదటి రకం ప్రయత్నంగా గుర్తింపు పొందింది. ఇటీవల పూర్తయిన ఫైనల్ లొకేషన్ సర్వేతో, ఈ ప్రాజెక్టు దిశగా కీలక అడుగు పడింది. సికింద్రాబాద్ నుంచి దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లే ఆరు రైలు మార్గాలతో అనుసంధానం కానున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్ర రవాణా వ్యవస్థను విప్లవాత్మకంగా మార్చనుంది.

హైదరాబాద్ చుట్టూ నిర్మించే ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు రాష్ట్ర రవాణా వ్యవస్థను మార్చివేయనున్న ఒక గేమ్?ఛేంజర్. ఈ 536?564 కిలోమీటర్ల పొడవైన రైలు మార్గం, సికింద్రాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ వంటి ఆరు కీలక రైలు మార్గాలతో అనుసంధానం కానుంది. దేశంలోనే మొట్టమొదటి రింగ్ రైలు ప్రాజెక్టుగా, ఇది హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు, చుట్టుపక్కల జిల్లాలకు సమర్థవంతమైన కనెక్టివిటీని అందిస్తుంది.ఈ ప్రాజెక్టు 8?10 జిల్లాలను (మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి?భువనగిరి, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి) కలుపుతూ, కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణంతో ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఇది స్థానిక వ్యవసాయ, వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలను బలపరుస్తుంది, రైస్, మొక్కజొన్న, పత్తి, పసుపు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఊతమిచ్చే అవకాశం ఉంది. ఈ రైలు మార్గం ప్రధానంగా గూడ్స్ రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్, నాంపల్లి స్టేషన్ల గుండా వెళ్లకుండా ఇతర రూట్లలోకి మళ్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఈ స్టేషన్లపై ఒత్తిడి తగ్గి, సరుకు రవాణా సమర్థత పెరుగుతుంది. సిమెంట్, క్లింకర్ వంటి పరిశ్రమలకు ఈ మార్గం ఒక వరంగా మారనుంది.దక్షిణ మధ్య రైల్వే మూడు ఎలైన్మెంట్ ఆప్షన్లను ప్రతిపాదించింది, వీటిలో ఆప్షన్?2 జనగామ, కామారెడ్డి జిల్లాలను కూడా కలుపుతుంది. ఈ ఆప్షన్లు వివిధ జిల్లాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి, తుది ఎలైన్మెంట్ ఖరారు కోసం విశ్లేషణ జరుగుతోంది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌లోని రద్దీని తగ్గించడంతో పాటు, రీజనల్ రింగ్ రోడ్‌తో సమన్వయంతో కొత్త శివారు పట్టణాలు, పారిశ్రామిక జోన్ల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇది రాష్ట్రంలోని సామాజిక?ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తూ, హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా మరింత బలోపేతం చేస్తుంది.

## గాల్లో రాయి వేశారా...
## భేటీ రహస్యం ఏంటీ

హైదరాబాద్, జూలై 19, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఎవరి అవసరం వారికి ఉంటుంది. సిద్ధాంతాల పరంగానే విభేదించుకుంటారు. అవసరం ఉన్నప్పుడు కలుసుకుంటారు, కలిసి పోటీ చేస్తారు. పొత్తు పెట్టుకుంటారు.. మద్దతు ఇచ్చుకుంటారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ టీఆర్ఎస్. నాడు రాష్ట్ర విభజనను తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించింది. దీంతో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కొ ?కు కేటీఆర్ టీడీపీని ఆంధ్రా పార్టీగానే చూశారు. కానీ, రాష్ట్ర విభజన తర్వాత ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడును బుక్‌చేసి హైదరాబాద్ నుంచి పంపించారు. అప్పటి నుంచి టీడీపీ, టీఆర్ఎస్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. గతంలో టీడీపీతో కలిసి పోటీ చేసిన కేసీఆర్.. రాష్ట్ర విభజన తర్వాత ఒక్కసారి కూడా కలవలేదు. కానీ, కేటీఆర్ ఇటీవల లోకేశ్‌ను రహస్యంగా కలిసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశాల వెనుక ఉద్దేశం ఏమిటని రేవంత్ ప్రశ్నించారు. ఈ ఆరోపణలు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.రేవంత్ రెడ్డి జులై 17న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్ లోకేష్‌ను అర్ధరాత్రి సమయంలో రహస్యంగా కలిశారని ఆరోపించారు. ఈ సమావేశాలు జీహెచ్ఎంసీ ఎన్నికలకు సంబంధించినవా లేక ఆంధ్రా సెటిలర్స్ ఓట్లను ప్రభావితం చేయడానికి సంబంధించినవా అని ప్రశ్నించారు. అదనంగా, కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ వాడి మరణించిన ఘటనను ప్రస్తావిస్తూ, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులను తెలంగాణకు తెప్పించినట్లు చెప్పారు. ఈ ఆరోపణలు రాజకీయంగా కేటీఆర్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి, కానీ వీటికి ఆధారాలు లేవు.కేటీఆర్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జులై 18న ఒక ఇంటర్వ్యూలో, లోకేష్‌ను కలవలేదని, అవసరమైతే పట్టపగలు కలుస్తానని, లోకేష్ తనకు సోదరుడిలాంటి వ్యక్తి అని అన్నారు. రేవంత్ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ చేసిన కేటీఆర్, ఈ వివాదాన్ని రాజకీయ కుట్రగా అభివర్ణించారు. అయితే రేవంత్ ఆరోపణలకు సమాధానంగా ఆధారాలు ఇంకా బహిర్గతం కాలేదు.లోకేష్ (టీడీపీ), కేటీఆర్ (బీఆర్ఎస్) రెండు వేర్వేరు రాష్ట్రాలు, రాజకీయ భావజాలాలకు చెందిన నాయకులు. అయినప్పటికీ, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సాంస్కృతిక, రాజకీయ సంబంధాలు ఇటువంటి సమావేశాల ఊహాగానాలకు ఆస్కారం ఇస్తాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలలో ఆంధ్రా సెటిలర్స్ ఓట్లు కీలకం కావడం, రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య, రాజకీయ సహకార అవసరాలు ఈ ఆరోపణల వెనుక కారణాలుగా ఉండవచ్చు. అయితే, ఈ సమావేశాలు నిజంగా జరిగాయా లేక రాజకీయ ఎత్తుగడల కోసం సృష్టించబడిన కథనమా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి, ఎంపి

విజయవాడ ఇంద్రకీలాద్రిలో కొలువుదీరిన కనకదుర్గమ్మను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని చిన్ని శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మ ర్యాద ల తో ఈవో రామారావు స్వాగతం పలికారు. అమ్మవారి ద ర్శనం అనంత రం ఆశీర్వచన మండపంలో వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అంద జేశారు. అనంతర ఈవో ప్రజాప్రతినిధులకు అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు

# కవితను వాస్తు దోషం పీడిస్తోందా



హైదరాబాద్, జూలై 19, ఇంటి వాస్తు.. ఇది చాలామంది నమ్మకం. ఈ వాస్తు బాగుంటేనే మనకు మంచి జరుగుతుంది అని.. తాము చేసే అన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తామని నమ్ముతూ ఉంటారు. అందులో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఆమె హైదరాబాదులో గాంధీనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కవితకు సరైన నివాసం లేదు. అప్పటి ఎన్నికల్లో ఆమె తన సిట్టింగ్ స్థానం అయిన నిజామాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బంజారాహిల్స్‌లోని నంది నగర్‌లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు కవిత. అయితే ఆ ఇంట్లోకి వెళ్లిన నాటి నుంచి ఆమెకు సరిగ్గా కలిసి రాలేదని ప్రచారం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల పాటు దగ్గరుండి ఎంతో ఇష్టంగా కట్టించుకుని ఇంట్లోకి గృహప్రవేశం చేసిన కవితకు.. ఆ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతూ ఉంటారు. ఆ ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి ఈడి కేసులు, సిబిఐ కేసులతో ఆమె సతమతమైంది. నందినగర్‌లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడి అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత దాదాపు ఆరు నెలపాటు జైలు జీవితం గడిపిన కవిత ..మళ్లీ అదే ఇంటికి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఆమెకు స్థానం దక్కడం లేదని కొంత నిరాశకు గురై తన తండ్రికి లేఖ రాశారు కవిత. తర్వాత పార్టీని, కేటీఆర్‌ని, హరీష్ రావుని ఇన్ డైరెక్ట్‌గా విమర్శిస్తూ వస్తున్నారు.అయితే కవిత ఇంతలా విమర్శలు చేస్తున్నా? బిఆర్ఎస్ అగ్ర నేతలతో పాటు అందరూ లైట్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు సిద్ధమయ్యారు. నెల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఈ మధ్యకాలంలోనే పూజ కార్యక్రమాలు పూర్తి చేసి మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రెన్స్ కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం ఆమె నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మార్చుతున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా.. ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం పూర్తయి? శ్రావణమాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఎమ్మెల్సీ కవిత.ఇప్పుడు తనకు మంచి జరగడం లేదని.. త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయని చెబుతున్నారు ఎమ్మెల్సీ కవిత. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా అనుకుంటున్నారు. నిజంగా వాస్తు దోషమే కవితకు బ్యాడ్ డేస్ తీసుకొచ్చిందా.. తాజా మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్‌లోకి వస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

# హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్'

కరీంనగర్, జూలై 19, సరికొత్త కార్యక్రమానికి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి దిశగా అడుగు వేసింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది. ప్లాస్టిక్?.. ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయలేని భాగంగా మారిపోయింది. ఆహార పదార్థాలు, పానీయాలను ప్యాక్ చేయటం దగ్గరి నుంచి ప్రతి వస్తువు తయారీలోనూ దీన్ని వాడుతున్నారు. ఓవైపు ప్లాస్టిక్ తో అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ? పరిస్థితుల్లో పెద్దగా మార్పులు రావటం లేదు. ముఖ్యంగా ఫంక్షన్ల వేళ? సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తెగ వాడేస్తున్నారు. తద్వారా ఆరోగ్యానికి కాదు? పర్యావరణ సమస్యలు కూడా రెట్టింపవుతున్నాయి.రోజురోజూ ప్లాస్టిక్ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో?. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్టీల్ సామాగ్రి వాడకం తప్పని సరి చేసేలా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హుస్నాబాద్ నియోజవర్గ పరిధిలోని 276 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.ఇక నుంచి నియోజకవర్గ పరిధిలో జరిగే పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించే దిశగా ముందుకెళ్లనున్నారు. వీటికి బదులుగా స్టీల్ సామాగ్రిని వాడేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ స్టీల్ బ్యాంక్ లో?. టిఫిన్ ప్లేట్స్,లంచ్ ప్లేట్స్ ,వాటర్, టీ గ్లాస్ లు, కప్స్, డిష్ లు ,బకెట్లు , చెంచాలు ,వంటలకు అవసరమైన గిన్నెలు తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయిప్లాస్టిక్‌కు బదులు స్టీల్ వాడకాన్ని ప్రోత్సహించే దిశగా ఈ స్టీల్ బ్యాంకులు పని చేస్తాయి. మంత్రి పొన్నం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ప్రజా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజారోగ్యం దిశగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పోన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారుతెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి స్వాగతం. హుస్నాబాద్ నియోజకవర్గం గ్రామీణ ప్రాంత నియోజకవర్గం. ఇక్కడ 160 గ్రామాలు ఉన్నాయి. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.. అందులో 500,400,300 కిట్స్ ఉన్నాయి. ఈ జిల్లా ఆదర్శంగా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను. నా నియోజకవర్గంలో ఎవరూ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాను" అని చెప్పుకొచ్చారు."340 హోటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశాం. 74 వేల రైస్ ప్లేట్స్ ఈ నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నాం. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండాలని అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాం. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే. నన్ను ఆశీర్వదించి గెలిపించిన మీకు అండగా ఉంటా. మట్టి పత్రాలు ప్రోత్సహించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. ప్లాస్టిక్ వాడడం మంచిది కాదు అని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చూపించాలి" అని మంత్రి పొన్నం వివరించారు. ప్లాస్టిక్ ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని ప్రశంసించారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు."ప్లాస్టిక్ తో మనకు ఇబ్బందులు వస్తాయి. కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చింది. ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మన కంటే ముందు తరం వారు చాలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకున్నారు. వారి చాలా ఆరోగ్యంగా ఉన్నారు" అని మంత్రి సురేఖ గుర్తు చేశారు."ప్లాస్టిక్ వందల సంవత్సరాలు భూమిలో కలిసిపోవు. భూమి ,నీటి కాలుష్యాన్ని చేస్తాయి. మురుగు నీరు వెళ్లకుండా అడ్డుపడుతుంటాయి. మీ ఆకలి తన ఆకలి అనుకొని సేవ చేసే వ్యక్తి పొన్నం ప్రభాకర్. వారి నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయటం దుర దృష్టితో ఆలోచించిన వ్యక్తి. ఇక నుండి ప్లాస్టిక్ మేము ముట్టుకోము అని మహిళలకు ప్రమాణం చేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను మన జీవితంలో నుండి దూరం చేయాలి" అని మంత్రి కొండా సురేఖ కోరారు.

# చిట్ చాట్ చిటపటలు

హైదరాబాద్, జూలై 19, తెలంగాణ రాజకీయాలకు చిట్‌చాట్ మంటలు అంటుకున్నాయి. గంజాయ్ బ్యాచ్ అంటూ అధికారపక్షం విపక్షాన్ని టార్గెట్ చేస్తుంటే? డైవర్ట్ రాజకీయాలు అస్సలొద్దు. దమ్ముంటే నిరూపించూ అంటూ విపక్షం అధికార పార్టీకి సవాల్ విసురుతోంది. అసలే తెలంగాణ రాజకీయాలు బనకచర్ల ఇష్యూతో భగభగ మండుతున్నాయి. ఇప్పుడు అగ్నికి ఆజ్యం అన్నట్లుగా చిట్‌చాట్ చిటపటలు కూడా అంటుకున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను గంజాయి బ్యాచ్‌తో పోల్చడంతో వివాదం రాజుకుంది.కేటీఆర్ చుట్టూ ఉండే వాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని, అతని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దుమారం రేపింది. కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకొని చనిపోయాడని, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికను కూడా తెప్పించినట్లు రేవంత్ చెప్పడంతో తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేగింది. అంతేకాదు లోకేష్‌ను ఐఖీ ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలన్నారు రేవంత్. అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్‌లు ఎందుకు చేశారని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు రేవంత్మరోవైపు రేవంత్ రెడ్డి చిట్ చాట్ మాటలపై బీఆర్ఎస్ మండిపడింది. గంజాయి బ్యాచ్ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ సవాల్ విసిరారు కేటీఆర్. డ్రగ్స్ కేసులు ఉంటే చూపించాలని, లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్నారు కేటీఆర్. గతంలోతాను చేసిన వైట్ చాలెంజ్‌కు..రేవంతే పారిపోయాడని? అసత్య ఆరోపణలతో రేవంత్ ప్రజాసమస్యలను డైవర్ట్ చేస్తున్నారని ఆరోపించారు కేటీఆర్మరోవైపు మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి చిట్‌చాట్ వ్యాఖ్యలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రేవంత్ బూతులతో ఢిల్లీ కాలుష్యం పెరిగిందని, కేటీఆర్ రాష్ట్ర గౌరవాన్ని అంతర్జాతీయంగా పెంచితే..సీఎం రేవంత్ బ్యాగ్‌లు మోసి తెలంగాణ పరువు తీసారంటూ విమర్శించారు. రేవంత్‌కు కంపల్సివ్ లై సిండ్రోమ్ ఉందని, రహస్య మంతనాలు రేవంత్‌కే సాధ్యమని విమర్శించారు. రేవంత్ బనకచర్లపై అడ్డంగా దొరికిపోయాడని, చర్చ జరిగిందని కేంద్ర మంత్రి నిమ్మల చెబుతుంటే? రేవంత్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు హరీశ్.రేవంత్ రెడ్డి చిట్‌చాట్ మంటలు తెలుగు రాష్ట్రాల రాజకీయాలను మరింత హీటెక్కించాయి. కేటీఆర్, లోకేష్ రహస్య సమావేశాల ఆరోపణలు బీఆర్ఎస్, టీడీపీ మధ్య సంబంధాలను హైలెట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా? బనకచర్లపై తెలంగాణ సమాజాన్ని రేవంత్ తప్పుదోవ పట్టించేప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ రివర్స్ అటాక్‌కు దిగుతోంది. మొత్తానికి చిట్‌చాట్ రగడ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.

# కోట్లు కురిపిస్తున్న ఫోక్ సాంగ్స్...

## జానపదాల ఖిల్లా.. జగిత్యాల జిల్లా..

హైదరాబాద్, జూలై 19, యూట్యూబ్ రాకతో ప్రపంచమంతా తెలంగాణ జానపదం వినిపిస్తోంది. తెలంగాణ ఫోక్ సాంగ్స్ నేడు కోట్లాది మందిని ఆకట్టుకుంటున్నాయి. కళాకారులకు ఆదాయ వనరుగా, తెలంగాణ సంస్కృతికి చిహ్నాలుగా నిలుస్తున్నాయి. ఇది కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అవకాశాలు వచ్చేలా చేస్తోంది. దాదాపు రూ.2, 3 లక్షలతో చిత్రీకరించిన పాటలు.. కోట్ల రూపాయలు కురిపిస్తున్నాయి. ఇటీవల రాను బొంబాయికి రాను.. పాట యూట్యూబ్‌లో రికార్డు సృష్టించింది. 400 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుని రూ.కోటి వరకు ఆదాయం తెచ్చిపెట్టినట్లు తెలుస్తోంది. పంట పొలాల్లో పని చేసుకుంటూ మాట్లాడే మాటలు.. ఉఛ్వాస నిశ్వాసలతో రాగాలుగా పరిమళించిన వేళ.. పక్షుల కిలకిల రావాలు, సెలయేళ్ల చప్పుళ్లు దరువులుగా మారిన సమయాన.. పల్లె పల్లవి కట్టి పాట పాడితే.. అవే జానపదాలు. చాలా భాషల్లో మొదటి సాహిత్యం జానపదాలే. అయితే, తెలంగాణకు మాత్రం అవి గుండెచప్పుడు అయ్యాయంటే.. అతిశయోక్తి కాదు. అన్యాయాన్ని ప్రశ్నించాలన్నా, మరదలితో చిలిపిగా మాట్లాడాలన్నా, ఓ పని చేసేముందు ఉత్సాహం ఉరకలెత్తాలన్నా పాట ఉండాల్సిందే. పెళ్లికీ, పేరంటానికీ తెలంగాణ పల్లెల్లో జానపదం మారుమోగాల్సిందే."బండెనక బండి గట్టి..", "రాజిగ ఓరి రాజిగా..", "పొదుస్తున్న పొద్దు మీద.." అంటూ పోరాటాలకు పాటల తూటాలు అందించడమే కాకుండా.. "ఒడ్డొడ్డు గడ్డిగోసి ఒడ్డు కింద పెట్టి.. ఒడ్డు నీడల తిరిగే వసుదేవుడేడే.. యాల రాడే నీలవరుడు.." అంటూ ప్రియుడి కోసం వెతుకుతున్న ప్రియురాలి సౌకుమార్యాన్ని ప్రదర్శించింది తెలంగాణ జానపదం. "రావణుడు మాయ రావణుడు.. కానీ దేశంబు పోయినాడు.. కానీ దేశంబు పోయి.. ముత్తెమంత (ముత్యం) సీతాను దెచ్చినాడు.." అంటూ పురాణాల జ్ఞానం తెలుపుతూనే..", "పాలోళ్లు పగోళ్లు.. నా కొడక రత్నం రతనయ్య.. పగబట్టి చంపిరిరా.." అంటూ దాయాదుల క్రూరత్వాన్ని తల్లి తన కొడుకు కళ్లకు కట్టిన తీరును వివరించింది. "పాకాల చెరువులోనా నాథుడా, గోపాల పువ్వున్నది.. ఆ పువ్వే తేవాలయ్యో నాథుడా.. మన నోమే నోమాలయ్యో నాథుడా.." అంటూ భర్తను చంపేందుకు భార్య ఎలా వ్యూహం పన్నిందో.. సమాజంలో ఇలాంటి మసకబారిన మెదళ్లు ఎలా ఆలోచిస్తాయో చూపించింది. ఇలా తెలంగాణ పల్లె పాటల గురించి చెప్పుకుంటూ పోతే రోజులు తరగవు.

టేప్ రికార్డర్లు వచ్చిన తర్వాతి సమయంలో ఈ జానపదాలు తెలంగాణ ప్రాంతమంతా వ్యాపించాయి. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ పల్లె పాటలకు పునర్వైభవం వచ్చింది. బతుకమ్మ పాటలు, బావమరదళ్ల చిలిపి ప్రేమ పాటలు.. చాలా ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఇక యూట్యూబ్ రాకతో ప్రపంచమంతటా తెలంగాణ జానపదం వినిపిస్తోంది.ఇప్పుడు తెలంగాణ ఫోక్ సాంగ్స్ సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో ప్రముఖ కార్యక్రమాల్లో (ఒడిశాలో ఓ కార్యక్రమంలో) దుమ్మురేపుతున్నాయి. ఇటీవల తెలంగాణలో జరిగిన మిస్ వరల్డ్ అందాల పోటీలు సహా క్రికెట్ మ్యాచ్‌ల్లోనూ తెలంగాణ జానపదాలు హైలైట్‌గా నిలిచాయి. యూట్యూబ్, సోషల్ మీడియాలోనూ ట్రెండింగ్‌గా మారుతున్నాయి. ఇలాంటి ప్రైవేట్ ఆల్బమ్స్‌కు మానిటైజేషన్‌తో కోట్ల రూపాయల్లో డబ్బులు వస్తుండటం గమనార్హం. అందుకు నిదర్శనమే ఇటీవల వచ్చిన "రాను బొంబాయికి రానూ.." పాట"రాను బొంబాయికి రానూ.." పాట యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తోంది. జనవరి 23న యూట్యూబ్‌లో విడుదలైన ఈ పాట.. 414 మిలియన్స్ వ్యూస్ సొంతం చేసుకుంది. అలా కేవలం రూ.3 లక్షల బడ్జెట్‌తో నిర్మించిన ఈ పాటకు యూట్యూబ్ ద్వారా దాదాపు రూ.1 కోటికి పైగా ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. ఇక వ్యూస్‌ని బట్టి మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాము రాథోడ్ ఈ పాటను అద్భుతంగా రాశారు. కళ్యాణ్ కీస్ మ్యూజిక్ ఇచ్చారు. సింగర్స్ ప్రభ, రాము కలిసి చాలా గ్రేస్‌తో పాట పాడారు.

మొదట ఈ పాటను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో షూట్ చేశారు. ఆ తర్వాత, క్లైమాక్స్‌కు మెరుగులు దిద్దాలని జగిత్యాలలో పలు ప్రాంతాల్లో తిరిగి చిత్రీకరించినట్లు సమాచారం. ఈ పాటకు డ్యాన్స్ మాస్టర్స్ మంచి మాస్ స్టెప్పులు కంపోస్ చేశారు.

వెట్టిచాకిరికి వ్యతిరేకంగా1978లో జైత్రయాత్ర సాగించిన జగిత్యాల.. చారిత్రక ఉద్యమాలకే కాదు.. జానపదాలకూ కేంద్ర బిందువుగా నిలుస్తోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో వస్తున్న చాలా జానపదాలు, కళాకారులు, రచయితలు జగిత్యాల నుంచే ఎక్కువగా ఉంటున్నారు. సుందరమైన ప్రాంతాలతో షూటింగ్‌లకు నెలవుగా మారిందీ జిల్లా. రోజుకు దాదాపు 3, 4 పాటలు ఈ జిల్లాలో ఎక్కడో ఒకచోట చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఇక్కడ ఇది సర్వసాధారణం అయిపోయింది. "రాను బొంబాయికి రానూ.." పాట కూడా ఈ జిల్లాలోని చిత్రీకరణ జరుపుకుంది.జగిత్యాల పట్టణంలో అంగడి బజార్, గడియారం ప్రాంతం, జగిత్యాల ఖిల్లా.. తదితర ప్రాంతాల్లో షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇక జగిత్యాల సమీపంలో ఉన్న రాంపూర్, లంబాడిపల్లి, కొడిమ్యాల, పొలాస, లక్ష్మీపూర్, ధర్మపురి నరసింహ స్వామి ఆలయం, లింగంపేట చెరువు, జగిత్యాల రైల్వేస్టేషన్, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం సమీప ప్రాంతాలు, గొర్రెగుండంలోని ప్రముఖ గుళ్లు, గడీలు, గోదావరి నది తీరం, చెరువులు షూటింగ్‌లకు వేదికగా మారాయి.ఈ ఫోక్ సాంగ్స్, యూట్యూబ్ వీడియోల వల్ల స్థానిక కళాకారులకు ఉపాధి దొరికితే, కొంత మందికి సినిమాల్లోనూ అవకాశాలు లభించాయి. బిగ్‌బాస్ గంగవ్వ, కనకవ్వ లాంటి వాళ్లు ఇలా అవకాశాలు దక్కించుకున్నవాళ్లే.జగిత్యాలకు చెందిన హరీశ్ పటేల్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా.. రాను బొంబాయికి రాను.., శెనగ చేన్ల నిలబడి.., ఓ పిలగ వెంకటి.., ఉడుకుడుకు రొట్టెలు.., వంటి సూపర్ హిట్ పాటలకు పని చేశారు. ఇదే ప్రాంతానికి చెందిన రాజ్ నరేంద్ర పలు పాటలను డైరెక్ట్ చేశారు. రాను బొంబైకి రాను.., కమలాపూరం రోడ్డు.., ఓ పిలగ వెంకటి.., కాపోల్లింటికాడ.. అనే పాటులు ఇటీవల చాలా ట్రెండింగ్ అయ్యాయి.ఇక జగిత్యాలకు చెందిన మామిడి మౌనిక.. సింగర్, రచయితగా .. దారి పొంటత్తుండు.., బావా జల్దిరావా వంటి పాటలు చేశారు. దారి పొంటత్తుండు.. సాంగ్‌తో నల్గొండకు చెందిన గుత్తా నాగదుర్గ ఫుల్ ఫేమస్ అయిపోయింది. అంతకుముందు కొన్ని పాటల్లో కనిపించినా.. ఈ పాట ఆమెకు చాలా పేరు తీసుకువచ్చింది.ఇక ఫోక్ సాంగ్స్ రచయితలుగా మహిపాల్, మల్లిక్ తేజ, అల్లె మధు, లక్ష్మీ కన్న బొమ్మెల్లన, లల్లాయిరే మహేష్.. వంటి వారు మంచి పేరు సంపాదించుకున్నారు. ఇక సిరిసిల్ల, కరీంనగర్ వంటి పట్టణాల్లో 4, 5 రికార్డింగ్ స్టూడియోలు ఉన్నాయి. వీరు.. ఈ పాటలే కాకుండా పొలిటికల్ సాంగ్స్ కూడా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే, సాధారణంగా ఒక్కో పాటకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. పాట హిట్ అయితే వ్యూస్‌ను బట్టి రూ.30 లక్షల నుంచి రూ. 50 లక్షల ఆదాయం వస్తోందిఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా.. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. అక్కడ కూడా నిత్యం ఫోక్ సాంగ్స్ చిత్రీకరణలు జరుపుకుంటాయి. హైదరాబాద్ సిటీలోనే దాదాపు 15 నుంచి 20 స్టూడియోలు ఉన్నాయి. ఈ జానపదాల వల్ల అనేక మందికి ఉపాధి వస్తోంది. ఒక్క పాటతో ఓవర్ నైట్‌లో సెలబ్రిటీలుగా మారినవారు ఎందరో ఉన్నారు. ప్రైవేట్ ఆల్బమ్స్, స్టేజ్ షోలు, వెబ్‌స్ట్రీమ్స్ ద్వారా కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రదర్శించే అవకాశాలు పెరుగుతున్నాయి.తెలంగాణ జానపదాలకు మోడర్న్ టచ్ ఇస్తున్నారు. సహజంగానే తెలంగాణ ఫోక్‌లో ఉండే మాస్ బీట్‌ను ఉపయోగించుకుని మాస్ నంబర్లను క్రియేట్ చేస్తున్నారు. హైబ్రిడ్ ఫ్యూజన్‌తో ఫోక్, ఎలక్ట్రో బ్యాండ్‌లూ పుట్టుకొస్తున్నాయి. సినిమాల స్థాయిలో వీడియో సాంగ్స్‌ను క్రియేట్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లోనూ తెలంగాణ పాటలు మారుమోగుతున్న విషయం అందరికీ తెలిసిందే.తెలంగాణ జానపదాలు కేవలం చరిత్ర పుటల్లో మరుగున పడిన మాటలు కావు. పల్లె జీవితపు జీవనాడుల నుంతి ఉద్భవించి.. డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టి ట్రెండ్‌కు తగ్గట్టు మారుతూ కోట్లాది మందిని ఆకట్టుకుంటున్నాయి. కళాకారులకు ఆదాయ వనరుగా.. తెలంగాణ సంస్కృతికి చిహ్నాలుగా ఉంటున్నాయి. భావితరాలకు వారసత్వంగా నిలుస్తున్నాయి. తెలంగాణ ప్రాంతంలో వికసిస్తున్న పల్లె పాటల కుసుమాలు.. తెలుగు జాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని కోరుకుందాం.

# చందునాయక్ మృతిలో కొత్త ట్విస్ట్...

హైదరాబాద్, జూలై 19, హైదరాబాద్ మలక్‌పేట్‌లోని సిపిఐ రాష్ట్ర నాయకుడు చందునాయక్ ను ఈనెల 15వ తేదీన శాలివాహన పార్క్ వద్ద తుపాకీతో కాల్చిచంపారు దుండగులు. బహిరంగ ప్రదేశంలో గన్ ఫైరింగ్ ను సీరియస్ గా తీసుకున్న తెలంగాణ పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు. చందునాయక్ హత్య కేసులో నిందితులను గాలించేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తాజాగా కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. చందునాయక్ హత్య వెనుక విహేతర సంబంధం ఉందని మొదట్లో అనుమానించారు, కానీ విహేతర సంబంధ కారణం కాదని తాజా విచారణతో క్లారిటీకి వచ్చినట్లుగా తెలుస్తోంది. చందునాయక్ తో సన్నిహితంగా ఉండే మాజీ మావోయిస్టు రాజేష్ తో ఏర్పడ్డ విభేదాలే హత్యకు కారణమని భావిస్తున్నారు. కుంట్లూరు వద్ద ఉన్న భూమిలో పేదల గుడిసెలు ఏర్పాటు చేసేందుకు చందునాయక్ సహకరించాడు. అదే ప్రాంతంలో చందునాయక్ తోపాటు రాజేష్ సైతం గుడిసెలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు, పేదలను బెదిరించి చందాలు ఏర్పాటు చేస్తున్నాడని గుర్తించిన చందునాయక్ ఇదే విషయాన్ని పార్టీ ముఖ్యనేతలకు పిర్యాదు చేశాడు. దీంతో రాజేష్ ను పార్టీ నేతలు మందలించినట్లుగా సమాచారం.పార్టీ నేతలకు తనపై ఫిర్యాదు చేయడంతోపాటు మామూళ్ల వసూళ్లకు చందునాయక్ అడ్డుపడుతున్నాడని భావించిన రాజేష్ కక్ష పెంచుకున్నాడు. చందునాయక్ ను హత్య చేసేందుకు వారం రోజులపాటు రెక్కీ నిర్వహించినట్లు సమాచారం. రాజేష్ తోపాటు అదే ప్రాంతానికి చెందిన తన సన్నిహితులు సుధాకర్, బాషా, శివతో పాటు మరో ఐదుగురు వ్యక్తులు ఈ హత్యకు సహకరించినట్లుగా తెలుస్తోంది. హత్యలో కీలకంగా వ్యవహరించిన మరో నిందితుడు ఏడుకొండలు కాల్ డేటాను పరిశీలించిన పోలీసులు మిగతా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. హత్య జరిగిన నాటి నుంచి యాదిరెడ్డి, రవిచంద్రాచారి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.కంట్లూరు గుడిసెల వివాదంలో రాజేష్ అండ్ గ్యాంగ్ తో విభేదాలు తారాస్దాయికి చేరడంతో అంతా ఏకమై చందునాయక్ ను హతమార్చేందుకు కుట్రపన్నినట్లుగా తెలుస్తోంది. హత్యకు ముందురోజు రాత్రి నిందితుల ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్ చేయడంతోపాటు హత్యకు ప్లాన్ చేసిన రోజున , ముందుగా ఇంటివద్దే చందునాయక్ ను కాల్చి చంపేందుకు సిద్దమయ్యారు. ఈ క్రమంలో ఇంటివద్ద రెక్కీ నిర్వహించారు. వీరిలో ప్రధాన నిందితుడైన మాజీ మావోయిస్టు రాజేష్ ను గమనించిన చందునాయక్ భార్య , ఇదే విషయాన్ని భర్తకు చెప్పింది. ఇంటి వద్ద రాజేష్ తిరుగుతున్నాడని, అయితే తనను పబ్లిక్ ప్లేస్ లో ఎవరేమీ చేయలేరని చెప్పిన చందునాయక్ లైట్ తీసుకున్నాడు. అయితే ఇంటి వద్ద హత్య చేసేందుకు అవకాశంలేకపోవడంతో వెనుక కారులో ఫాలో అయ్యారు. శాలివాహన పార్క్ వద్దకు చేరుకోగానే తుపాకీతో కాల్చి చంపి పారారయ్యారు. హత్యలో నలుగురు నిందితులు ప్రత్యక్షంగా పాల్గొంటే, మరో ఐదుగురు హత్యకు స్కెచ్ వేయడంతోపాటు ఎప్పటికప్పుడు చందునాయక్ కదలికలపై సమాచారం అందించేవారు. చందునాయక్ ను పార్క్ వద్ద తుపాకీతో కాల్చిన వెంటనే చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి ఓక్యాబ్ లో ఉప్పల్ వరకూ వెళ్లిన నిందితులు, ఉప్పల్ నుంచి బస్సులో చౌటుప్పల్ వెళ్లినట్లుగా తెలుస్తోంది. క్యాబ్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు, డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా నిందితుల కాల్ డేటా, సెల్ టైవర్ లొకేషన్, తప్పించుకున్న మార్గంలోని సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే 4గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరో ఐదుగురు నిందితుల ఆచూకీ గుర్తించినట్లుగా సమాచారం.

# కవిత ప్లాన్ ఏంటీ...

నిజామాబాద్, జూలై 19, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో కలకలం సృష్టించాయి. దీంతో ఆధిపత్యపోరులో ఎవరి వైపు ఎవరుంటారనే చర్చ ప్రస్తుతం ఊపందుకుంది. బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ ను సమర్థిస్తూ సంబరాలు చేసుకోవడం, దాన్ని ప్రశ్నిస్తూ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై చెలరేగిన దుమారం, ఆవిషయంలో పార్టీ తనకు మద్దతు ఇవ్వకోవడంపై ఆమె నర్మగర్భ వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి ఇంకా ముదిరింది. అయితే తాను పార్టీలో ఉండలేక, మరో పార్టీలో చేరలేక, కొత్త పార్టీ పెట్టలేక అంతర్గత మథనం కొనసాగుతోంది.తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ పార్టీకి అనుసంధానంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి పేరుతో సాంస్కృతిక భూమిక నిర్వహించారు. తదనంతరం కేటీఆర్ రాజకీయ రంగప్రవేశంతో పార్టీలో తన ప్రాభవం తగ్గినట్లు భావిస్తున్నారు. పార్టీ ప్రధాన నిర్ణయాల్లో ప్రముఖ పాత్ర నిభాయించిన ఆమె తండ్రి ఇచ్చిన బలంతో ఎదురులేని శక్తిగా పార్టీలో ఎదిగారు. పార్టీ పరిస్థితుల గురించి గ్రౌండ్ రియాలిటీస్ తెలిసిన కవిత కు పెద్దాయన కేసీఆర్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని చెబుతారు. అయితే రెండో టర్మ్ ఎన్నికల సందర్భంగా తిరిగి పోటీ చేసిన కవిత అదే పార్లమెంట్ పరిధిలో ఓటమి చవిచూడడం పార్టీలో ప్రాధాన్యత విషయంలో వెనుకబడ్డారు. ఆ సమయంలో కేటీఆర్ వర్గం ఆయన్ను ముఖ్యమంత్రి చేసే అవకాశాలున్నాయని అంతర్గతంగా ప్రచారం చేయడం. మీడియా కూడా ఆ విషయాన్ని హైప్ చేయడంతో దాదాపు నెల రోజుల పాటు అంతర్గతంగా పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ శ్రేణుల అభిప్రాయాన్ని సేకరించే పనిలో పడిన కేసీఆర్ ఒక్కసారిగా యూటర్న్ తీసుకొని ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టాలని, ఎవరు ఈ విషయంపై మాట్లాడినా చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో కవిత, కేసీఆర్ ను ప్రభావితం చేసి ఉండవచ్చని కూడా కథనాలు వెలువడ్డాయి. కేటీఆర్ ఆ సమయంలో సీఎం కాకుండా అడ్డుగా నిలిచింది కవితనే అని కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది. కవిత మొదటిసారి నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచిన తరువాత ఆ పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఆమెకుఏర్పడిన తరువాత మద్దతుగా నిలిచారు. ఆ తరువాత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ను నియమించి పార్టీ పగ్గాలు పగ్గాలు అప్పగించడం, ఆ తరువాత ఎన్నికలో పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే.అయితే ఎంపీ ఎన్నికల్లో తన ఓటమికి పార్టీ నాయకులే కారణమని అనుచర, సహచర వర్గాలతో వ్యాఖ్యానించడం. తరువాత లిక్కర్ కేసులో ఉచ్చు బిగుసుకొని జైలు పాలవ్వడంతో జరిగింది. అయితే జైలు నుంచి తిరిగి వచ్చిన తరువాత కవిత మౌనంగా ఉంటుందని భావించారు. కానీ అందుకు విరుద్ధంగా జాగృతి నాయకులను తిరిగి కార్యోన్ముఖులను చేస్తూ తన ప్రాభవాన్ని చాటుకునే ప్రయత్నంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పనిగా పెట్టుకున్నారు.కార్యక్రమాలకు బిఆర్ఎస్ నాయకులు హాజరుకాకపోవడంతో కూడా పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని పసిగట్టి, తండ్రి కేసీఆర్ కు పార్టీ పరిస్థితిపై సూచనలు అందిస్తూనే, పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ లేఖ రాయడం, ఆ లేఖ మీడియాకు బహిర్గతం కావడం, ఈ విషయంపై ఆమె సీరియస్ గా కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని మీడియా ముందు వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఒక సమయంలో కవిత కొత్తపార్టీ పెడుతుందని ప్రచారం జరిగింది. తనకు వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు పార్టీలోని బలమైన శక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు గ్రహించిన ఆమె ఇంకా దూకుడు ప్రదర్శిస్తూ, మరికొన్ని కార్యక్రమాలను తీసుకున్నారు. కానీ ఆమె దూకుడును తట్టుకోలేకనే ఆమె కాళ్ళలో పార్టీ పెద్దలే కట్టే పెడుతున్న ఈ సమయంలో కవిత ఏం నిర్ణయం తీసుంటుందోననే చర్చ, ఊహాగానాలు కుప్పలు, తెప్పలుగా వినిపిస్తున్నాయి.

# భార్యను చంపిన భర్త సూసైడ్



తిరుపతి చంద్రగిరి నియోజకవర్గం మంగళం సమీపంలో శనివారం తెల్లవారుజామున ఉష తన భర్త లోకేశ్వర్ చేతిలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే హత్య అనంతరం లోకేశ్వర్ సైతం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుమల నగర్ లోని ఆయన ఇంటిలో ఉరి వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, సీఐ సునీల్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# యూరియా.. ఏదయా...!



వైరా : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే అన్నదాతలకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. యూరియా ఎదయా అంటూ నిలదీతల పర్వం ప్రారంభమైంది. వైరా మండలంలోని పాలడుగు గ్రామంలో యూరియా కోసం రైతులు శనివారం ఉదయం ఆందోళనకు దిగారు. ఈ గ్రామంలోని సొసైటీకి సంబంధించిన గోదాము శిథిలావస్థకు చేరింది. దీంతో ఈ గోదాములో యూరియా నిల్వచేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇటీవల ఈ గ్రామానికి మూడు లారీల యూరియా కేటాయించారని రైతులు చెబుతున్నారు. అయితే యూరియా నిల్వచేసే స్థలం లేదని ఆ మూడు లారీల యూరియాను పక్కనే వున్న గొల్లపూడి గ్రామానికి తరలించారని రైతులు పేర్కొంటున్నారు. తమ గ్రామం పేరుతో వచ్చిన యూరియాని గొల్లపూడి తరలించినప్పుడు తమకు కనీస సమాచారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లపూడిలో యూరియా పంపిణీ చేస్తున్నామని తమ గ్రామంలో కనీసం చాటింపు కూడా వెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మూడు లారీల యూరియా ఎవరికి ఎప్పుడు ఎక్కడ పంపిణీ చేశారంటూ రైతులు నిలదీస్తున్నారు. శనివారం ఉదయం పాలడుగు గ్రామానికి ఒక లారీ లోడ్ యూరియా సరఫరా చేశారు. దీంతో యూరియా కోసం గ్రామంలోని రైతులందరూ ఒక్కసారిగా ఎగబడ్డారు.అయితే రైతులందరికీ యూరియా సరిపడే పరిస్థితి లేకపోవడంతో ఆందోళనకు దిగారు. సొసైటీ గోదాము వద్ద రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఒక్క లారీ లోడ్ యూరియా తమ గ్రామానికి ఎలా సరిపోతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల క్రితం వచ్చిన మూడులోడ్ల లారీలను గ్రామంలోని రైతులకు పంపిణీ చేయకుండా ఎందుకు ఇతర గ్రామానికి తరలించాలని ప్రశ్నిస్తున్నారు. ఒక దశలో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఒకటి రెండు రోజుల్లో మరో లారీ యూరియాను గ్రామానికి తీసుకువస్తామని సంబంధిత సిబ్బంది చెప్పటంతో రైతులు శాంతించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత వారం రోజుల నుంచి రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. జిల్లాలోని సొసైటీలో ప్రభుత్వం నిర్ణయించిన రూ.266.50 యూరియా బస్తాను విక్రయిస్తున్నారు. అయితే ప్రైవేటు డీలర్లు మాత్రం 350 నుంచి 400 రూపాయలకు బ్లాక్ లో యూరియాని విక్రయిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు

# అర్చకుల సమస్యలను ముఖ్యమంత్రికి వివరించిన డా చైర్మన్



తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తిరుపతి విమానాశ్రయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టిటిడిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అర్చకుల సమస్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వివరించారు. ముఖ్యమంత్రి కి అర్చకులు చేత వినతి పత్రం అందజేయించారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అర్చకుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి అర్చకులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్లీ

# -నేడు ఆయన వర్ధంతి



మార్షల్ ఆర్ట్స్ లో రాజాధిరాజు బ్రూస్లీ, అయన అమెరికాలో జన్మించి, హాంకాంగ్ లో పెరిగిన కరాటే యోధుడు, నటుడు. ఆయన్ను చాలామంది 20 వ శతాబ్దంలోనే ప్రఖ్యాతి గాంచిన యుద్ధ విద్యా ప్రవీణుడిగా, సాంస్కృతిక చిహ్నంగా భావిస్తారు.బ్రూస్ లీ 1964 లో లిండా ఎమెరీని వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన కుమారుడు బ్రాండన్ లీ, కుమార్తె షానన్ లీ కూడా నటులే. తమ్ముడు రాబర్ట్ 1960వ దశకంలో హాంకాంగ్ ను ఒక ఊపు ఊపిన థండర్ బర్డ్స్ అనే సంగీత బృందంలో సభ్యుడు. బ్రూస్ లీ లో తన సినిమాల్లో చైనా సంప్రదాయాలను, జాతీయ గౌరవాన్ని ఎక్కువగా చూపించడం చేత చైనీయులు లీని అమితంగా అభిమానించేవారు. చైనీయుల సాంప్రదాయ క్రీడయైన కుంగ్ ఫూను లీ తన సినిమాల్లో ఎక్కువగా ప్రదర్శించేవాడు. బ్రూస్లీ నవంబరు 27, 1940 న కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కో అనే నగరంలో పుట్టి, హాంకాంగ్ లో పెరిగాడు. ఇతని అసలు పేరు లీ జూన్ ఫాన్. లీ జన్మించిన సంవత్సరం చైనీస్ క్యాలెండర్ ప్రకారం డ్రాగన్ సంవత్సరం. బ్రూస్ లీ 1973 వ సంవత్సరంలో ఎంటర్ ది డ్రాగన్ చిత్రంలో నటించాడు. కానీ, అతడు ఈ చిత్రం విడుదలకు ముందే చనిపోయాడు. అప్పటి మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు ఫిజికల్ కండిషనింగ్ కోసం ఎక్కువ సమయం కేటాయించేవారు కాదని బ్రూస్ లీ అభిప్రాయపడేవాడు. అన్నిరకాలుగా ఫిట్ గా ఉండటం కోసం బాగా కసరత్తు చేసేవాడు. వింగ్ చున్ విధానంలోని వన్ ఇంచ్ పంచ్కి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాడు. 1964లో జరిగిన లాంగ్ బీచ్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో మొట్టమొదటిసారి అతను ఈ పంచ్‌ని ప్రయోగించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. వస్తువుకు కేవలం ఒక అంగుళం దూరంలో చేతిని ఉంచి, కనురెప్ప కాలంలో బలమైన పంచ్‌ని విసరడం ఎలా సాధ్యమైందో ఎవరూ గుర్తించలేకపోయారు. చాలాకాలం ఈ విధానంపై అధ్యయనాలు జరిగాయి. చివరికి టెక్నిక్‌తో మాత్రమే ఇది సాధ్యమవుతుందన్న నిర్ధారణకు వచ్చారు. సహజంగా శక్తినంతా కూడగట్టుకొని, చేతిని బలంగా విసిరితే తప్ప బలమైన దెబ్బ తగలదు. కానీ, బ్రూస్ లీ మందంగా ఉండే చెక్కను సైతం వన్ ఇంచ్ పంచ్‌తో ముక్కలు చేసేవాడు. వస్తువుకు అతి సమీపం నుంచి కొడితే అంత బలమైన దెబ్బ తగులుతుందన్నది ఆశ్చర్యం కలిగించినా, అది అక్షరసత్యమని నిరూపించాడు బ్రూస్ లీ. ఇప్పుడు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్‌లో వన్ ఇంచ్ పంచ్ ఒక భాగమైంది. అయితే, అపారమైన అనుభవం ఉన్నవారికే అది సాధ్యమవుతుంది. ఐదు దశాబ్దాల క్రితమే వన్ ఇంచ్ పంచ్ ని ప్రపంచానికి పరిచయం చేశాడు బ్రూస్ లీ. బ్రూస్ లీ గురించిన కొన్ని విశేషాలు తెలుసుకుందాం.. పీడ్ ఫైటింగ్ టెక్నిక్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి బ్రూస్ లీ. 32 ఏళ్లకే చనిపోయిన ఈ మార్షల్ ఆర్టిస్ట్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు.బ్రూస్ లీ ప్రైవేట్‌గా కుంగ్ ఫూ పాఠాలు చెప్పటానికి గంటకు 275 డాలర్లు వసూలు చేసేవాడు.ఫైటింగ్‌లో బ్రూస్ లీ చెయ్యి కనురెప్పపాటు కంటే వేగంగా కదులుతుంది. ఈ వేగాన్ని నిరూపించటం కోసం బ్రూస్ లీ ఓ టెక్నిక్ ప్రదర్శించేవాడు. ఓ వ్యక్తి తన చేతిలో నాణాన్ని ఉంచుకుని అరచేతిని మూసేలోగా బ్రూస్ లీ ఆ నాణాన్ని దొరకపుచ్చుకునేవాడు.ఒక అంగుళం దూరం నుంచే పవర్‌ఫుల్ పంచ్ ఇవ్వటంలో బ్రూస్ లీ నేర్పరి. 1973 జులై 20 న ఎంటర్ ది డ్రాగన్ సినిమాకు గోల్డెన్ హార్వెస్ట్ అనే స్టూడియోలో డబ్బింగ్ జరుగుతుండగా లీ ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. మెదడు విపరీతంగా ఉబ్బిపోవడం దీనికి కారణం. వెంటనే లీని హాంకాంగ్ బాప్టిస్ట్ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికీ బ్రూస్ లీ కోమాలోకి వెళ్ళిపోయారు. ఒక గంటలోనే చనిపోయాడు.

# ఘనంగా ప్రారంభమైన తాండూర్ ఉర్సు ఉత్సవాలు

## ఈ ఉత్సవాలకు వంద ఏండ్ల చరిత్ర

## వివిధ రాష్ట్రాల నుండి భక్తుల రాక

## కట్టుదిట్టంగా పోలీస్ భద్రత ఏర్పాట్లు



తాండూర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే బెల్లంపల్లి నియోజకవర్గంలో గల తాండూర్ ఉరుసు ఉత్సవాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఈ మేరకు ఆదివారం తాండూర్ గ్రామంలోని దర్గా వద్ద ఘనంగా ఉరుసు ఉత్సవ వేడుకలను ప్రారంభించారు ఈ ఉరుసు ఉత్సవాలు గత 300 సంవత్సరాల నుండి కొనసాగుతున్నాయి. ఈ యొక్క ఉత్సవాల్లో కవాలి నృత్యాలు సైతం ఉండనున్నాయి. ఇందుకు గాను వివిధ. రాష్ట్రాల నుండి కళాకారులను రప్పిస్తున్నారు. అవి అక్కడికి వచ్చిన భక్తులను ఎంతగానో అలరింపచేస్తూ ఆకట్టుకుంటాయి. ముక్యంగా కవాలి నృత్యాలు తిలకించడానికి చిన్నా, పెద్దా తేడా లేకుండా హాజరవుతారు. రాత్రింబవళ్లు అక్కడ కాలక్షేపం చేయడం ప్రతీ ఏట కనబడుతుంది. ఎంతో ప్రాముఖ్యం గల ఈ ఉరును ఉత్సవాలను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుండి సైతం భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద ఎత్తున తరలి రానున్నారు. కుల,మత వర్గాలకు అతీతమైనది కావడంతో ఈ ఉత్సవంకు ఎంతో ప్రాధాన్యం, ప్రాముఖ్యం సంతరించుకుంది. దీంతో సబ్బండ వర్గాలు తరలి రావడం మనకు శనిపిస్తుంది. కొంత మంది ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి ముందస్తుగానే తాండూర్ మండల కేంద్రానికి చేరుకున్నారు. వారి వారి సమీప బంధువుల ఇళ్లళ్ళకు చేరుకున్నారు. ఈ వేడుకలకు దర్గా కమిటీ ముందస్తు ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. ఈ మేరకు దర్గా చుట్టుపక్కల సమీప పరిసరాలను పరిశుభ్రం చేశారు. దర్గా నిర్మాణాలకు సైతం రంగులు అద్ధి అలంకరించి చేశారు. ఈ తృవాలకు రానున్న భక్తులుకు ఎలాంటి అసౌకర్యం కాకుండా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కమిటీ జదివరకే ప్రకటించింది. సందర్శకుల సౌకర్యార్థం చిరు వ్యాపార సముదాయాలు వెలిశాయి. ఈ సమదాయాల్లో తినుబండారాల నుండి మొదలుకొని పిల్లల ఆట వస్తువుల వరకు లభించును ఈ రెండు రోజుల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా దర్గా కమిటీకి పోలీసు వారు సైతం దిశా నిర్దేశం చేస్తున్నారు.

# బోనాలేత్తిన పాఠశాల ఉపాధ్యాయురాళ్లు

## -కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు



మంథని తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా ముందస్తుగా శనివారం మంథని కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయురాళ్లు బోనమెత్తారు.ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంథని డివిజన్ లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ పాఠశాల డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసిఎఐ!

**2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్**

**ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి**

**పెట్టుబడుల కోసం పోటీపడతాం...**

**జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్**

**ఐసిఏఐ స్ఫూర్తి మెగా కాన్ఫరెన్స్ లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**



గుంటూరు: ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఎఐంఎ) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుంది, భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఎఐంఎ ఉంటుంది.

**సిఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఎఐంఎ) కుటుంబసభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సిఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఏఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలి. చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు అంలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం. ఆర్థికాభివృద్ధిలో సిఏల పాత్ర కీలకంసిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ ఎకౌంటెంట్. వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి $30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోడీజీ ఆకాంక్ష కాగా, అందులో $2.4 ట్రిలియన్ సాధించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఎపి బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎపి ప్రస్తుత వాటా 4.85% కాగా, 2047 నాటికి 6.67%గా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలకపాత్ర వహించాల్సి ఉంది. క్వాంటమ్ తో మారనున్న రూపురేఖలుసౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడతామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

**చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు.సిఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్‌నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్‌సి) వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ఐసిఎఎస్ఏ) గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి

### వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి పిలుపు



బ్రహ్మం గారి మఠం తెలుగుదేశం పార్టీ ఏడాది పాలన వైఫల్యాలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎగ్గొట్టిన వైనం వైఎస్ఆర్సిపి నేతలు నాయకులు కార్యకర్తలు లక్ష్యంగా సాగుతున్న కుట్రలు దాడులపై సమావేశంలో చర్చించారు శుక్రవారం పోరుమామిళ్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టిన తీరును ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని ఆ మేరకు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ప్రజలకు వివరించాలన్నారు ఈ విస్తృత స్థాయి సమావేశానికి బద్వేల్ శాసన సభ్యురాలు సుధా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి రాష్ట్ర ఆర్టిఐ సంయుక్త కార్యదర్శి ఎలిజర్ల నాగ సుబ్బారెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి చొక్కారావు జయంతి

### నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇతర ముఖ్య నేతలు

కరీంనగర్ మాజీ మంత్రి చొక్కా రావు జయంతి సందర్భంగా వారితో ఉన్న స్మృతులను మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుకు చేసుకున్నారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయంజిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత.నీతికి నిజాయితీకి మారుపేరు గా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి 1957 ప్రాంతంలో రవాణా శాఖ మంత్రి అయితే నేను వారి శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రి గా వ్యవహరిస్తున్న. ఎల్ఎం డి, లో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి వారి పేరు పెట్టుకోవడం జరిగిందిరాజకీయాల్లో ఒక నితిబద్ధత కలిగిన చొక్కారావు ఉన్నారు. వారి దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాంఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలి వారి జీవిత చరిత్ర చూస్తే అర్థం అవుతుంది.రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉందిత్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి.కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావు చూసి నేర్చుకోవాలి.నేటి యువత కు వారి ఆశీర్వాదం వారి ఆలోచన విధానం ఉండాలి.

## ప్రజా సమస్యలను లేవనెత్తే

### నాయకులపై కేసులు సరికాదు

హైదరాబాద్ రాజ్యాంగబద్ధంగా ప్రజా సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ నేత గౌతమ్ ప్రసాద్ ను అరెస్ట్ చేయొద్దు అంటూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో జూబ్లీహిల్స్ పి ఎస్ లో గౌతమ్ ప్రసాద్ పోలీసుల ముందు హాజరయ్యారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీస్తున్నందుకే తమలాంటి వారిపై కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలు మార్చుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలి తప్ప ప్రశ్నించిన వారిపై కేసులు ఏమిటని నిలదీశారు. గౌతమ్ ప్రసాద్ పై పెట్టిన కేసు పూర్తిగా అసంబద్ధమైనదని అయన తరపున న్యాయవాది తెలిపారు. న్యాయస్థానానికి ఇదే విషయాన్ని విన్నవించగా అరెస్టు చేయొద్దు అంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం న్యాయస్థానంలో పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వనున్నట్లు న్యాయవాది తెలిపారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపులు డి పట్టించుకొని ఎక్సైంజ్ అధికారులు

### - సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




బ్రహ్మంగారి మఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అధికమవుతున్నాయని దీంతో ఏ సమయమైనా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వారు అన్నారు. దీంతో మందుబాబులు పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులను భక్తులను సైతం ఇబ్బంది పెట్టే మందుబాబులు ఉన్నారని రోడ్ల మీద పడిపోవడం, గుడిలో పడిపోవడం వంటి జరుగుతున్నాయని వారన్నారు. కొంతమంది మచ్చలవిడిగా తాగి వచ్చేటువంటి యాత్రికులను నోటికి వచ్చినట్లు తిడుతూ వారిని బాధపెడుతున్నారని వారన్నారు. ఈ విషయాన్ని కూడా ఎక్సైంజ్ అధికారులకు తెలిసిన కూడా పట్టించుకోకపోవడం దారుణమని వారన్నారు. పుణ్యక్షేత్రంలో మద్యం అమ్మకాలు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ ఐదు రోడ్ల కుడలి లోనే బెల్ట్ షాపు లను పెట్టుకోవడానికి మండల, స్థానిక నాయకుల అండదండలతో అనుమతితోనే ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు, బెల్ట్ షాపులకు కూత వేటు దూరంలోనే గర్ల్స్ హై స్కూల్, ప్రవేట్ స్కూల్ ఉన్నాయని అంతే కాకుండా అమ్మవారి శాల కూడా ఉందని ఇదే రోడ్డుపైన విద్యార్థులు స్కూల్ కి వెళ్తారని, చిన్న పిల్లలను పిలుచుకుని పేరెంట్స్ వస్తారని, విద్యార్థులకు, మహిళలకు మందు బాబుల నుండి రక్షణ కరువయ్యే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో లేకుండా చేయాలని ఇందుకు ఎక్సైంజ్, మరియు పోలీసు వారు కఠినచర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు గత ప్రభుత్వ హయంలో ప్రస్తుత ఎంపిపి వీరనారనాయణ రెడ్డి దేవాలయానికి దగ్గరలో ఉన్నటువంటి చికెన్ షాప్ లని కూడా దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంచారని అలాంటిది ఇప్పుడు బెల్ట్ షాపులు బ్రహ్మంగారి దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులకు బస్సు దిగగానే పుట్టగొడుగుల్లా వ్యాపించి ఉన్నాయని తక్షణమే వీటిని అరికట్టాలని లేని పక్షంలో బ్రహ్మంగారిమఠం ప్రజలందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోవింద్, హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.

## రోజా అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి

తిరుపతి నగరి మాజీ మంత్రి రోజా ఎమ్మెల్యే భాను ప్రకాష్ పై ఆరోపణలు చేస్తున్నారు. గాలిలో గెలిచాడు.. గాలిలో కొట్టుకు పోతాడని అన్నారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ 45వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. 2019లో రోజా కి 330 ఓట్లు మాత్రమే వచ్చాయని టీడీపీ నేతలు అన్నారు.

2019- 2024 వరకు ఎమ్మెల్యే గా మంత్రిగా, వివిధ పదవులు పొంది ఆమె మాత్రమే అభివృద్ధి చెందింది తప్ప నియోజకవర్గం అభివృద్ధి కాలేదన్నారు. ఆమె హయాంలో నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు జరిగాయి. ఆమె అన్నదమ్ముల అభివృద్ధి చెందారు. ఏపీఐఐసీ చైర్మన్ గా ఏమి చేసిందో చెప్పాలి, కుటుంబ సభ్యులతో పంచుకుని దాచుకున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, మైనింగ్, బియ్యం, ఇసుక, దోచుకొని దాచుకున్నారు. ఎమ్మెల్యేల గాలి భానుప్రకాష్ పై ఆరోపణలు తగవని అన్నారు.

కూటమి ప్రభుత్వం లో నియోజవర్గం అంతటా రోడ్లు వేసి అభివృద్ధి పనులు పూర్తి చేశాము. గతంలో జడ్పీటీసీ నిధులు రూ.140 కోట్లలలో ఎంత తెచ్చావు.. నిధుల కోసం లేఖ రాసిన నిధులు రానివ్వకుండా అడ్డుపడింది. కూటమి ప్రభుత్వం జడ్పీటీసీ నిధులతో రూ.1.20 కోట్లు తాగు నీటి కి తెచ్చామని అన్నారు. రెండు కోట్లు నాబార్డు నిధులతో రోడ్డు వేస్తాము.. కేవలం నెల రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ 2వేల గురించి మాట్లాడారు.. ఆ రెండువేలు కమీషన్ తీసుకుని రోజా కుటుంబసభ్యులు నియోజకవర్గంలో అన్ని రకాల పనులు చేశారని ఆరోపించారు.

రోజా వాళ్ల అన్నమీదే కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చెప్పింది మరచిపోయారు.. రోజా కుటుంబం 6నెలలు బాగా ఉంటారు.. మరో ఆరు నెలలు వీడి పోతారు.. ఆదాయం ఉంటే మళ్లీ కలుసుకుంటారు.. ఇలాంటి వారు గాలి భాను ప్రకాష్ కుటుంబ గురించి మాట్లాడుతున్నారు. నగరి అభివృద్ధి విషయంలో సలహాలు ఇస్తే సేకరిస్తాం..కాని ట్రోలింగే కోసం ఇష్టానుసారం మాట్లాడుతుందని విమర్శించారు. చెక్కులు తీసుకుని పాదిరేడువద్ద భూములు, టోల్ గేట్ వద్ద ఫారెస్ట్ భూమి అమ్ముకున్నారు. ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# మొబైల్ వలస సహాయ కేంద్రాన్ని" ప్రారంభించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్ జూలై 19 తెలంగాణ రాష్ట్రంలోని వలసదారుల మరియు బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు మద్దతుగా "మొబైల్ వలస సహాయ కేంద్రాన్ని" వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ లో ప్రారంభించారు. ఇది ఐక్యరాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ వలస సంస్థ (ఐఓఎం) మరియు ఈయా సంయుక్త కార్యచరణగా రూపొందించబడినది. ఈ మొబైల్ వలస సహాయ కేంద్రం (ఎ-ఓఖీఅ) ద్వారా నిజామాబాద్ మరియు నారాయణపేట జిల్లాల్లో వలస వెళ్లుతున్న గ్రామీణ కుటుంబాలకు వలసకు ముందు, వలస సమయంలో మరియు తిరిగి వచ్చాక వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత, సేవలు అందించబడతాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి.గోపీ, ఈయా కు చెందిన అగ్రిబిజినెస్ స్పెషలిస్ట్ జగన్మోహన్ రెడ్డి, ఐఓఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, ఔచిచి అధ్యక్షురాలు సిస్టర్ లిస్సీ జోసఫ్, ప్రాజెక్ట్ అమలు బృందం తదితరులు పాల్గొన్నారు. డా. గోపీ ఈ సంయుక్త కార్యక్రమ లక్ష్యాలను వివరించి, జిల్లాల స్థాయి అధికారులతో సమన్వయంగా శిక్షణలు నిర్వహించబోతున్నట్లు మంత్రి కి తెలియజేశారు.వలస సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తూ మంత్రి మాట్లాడుతూ "ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి, ఎంపికచేసిన ప్రాంతాల రైతులకు మట్టి పరిక్షలు, సేంద్రీయ వ్యవసాయ విధానాలపై, పశుపాలనపైన వర్చువల్ శిక్షణలు ఇవ్వాలి" అని సూచించారు. ఇకపై ఈ వాహనాల ద్వారా మొబైల్ మట్టి నమూనా పరీక్షలు మరియు పశుసేవల వంటి ఇతర సేవలు కూడా రైతులకు అందించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. జఔ భాగస్వామ్య సంస్థల కృషిని మంత్రి ప్రశంసించారు.ఇక వలస వెళ్ళిన కుటుంబాలలో మహిళలు తరచూ ఇంటిలో ఒంటరిగా మిగిలిపోతున్నారు. అటువంటి మహిళలకు గ్రామాల్లోనే సేవలు అందించేందుకు ఈ మొబైల్ వాహనం ఉపయోగపడుతుంది. ఇది వారిని శక్తివంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది." అని మంత్రి అన్నారు.

# హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన .. భయాందోళనకు గురువుతున్న భాగ్యనగర వాసులు

హైదరాబాద్ జూలై 19 హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన .. దీంతో భాగ్యనగర వాసులు భయాందోళనకు గురువుతున్నారు. శుక్రవారం ను మించి వాన దంచి కొట్టడం తో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు నీట మునుగుతాయా..? అని ఆందోళన చెందుతున్నారు. ప్యాట్నీ సెంటర్, పైగా కాలనీ, ఉప్పల్,నాచారం , బయో డైవర్సిటీతో పాటు పలు ఏరియాలు నీట మునిగి అటు వాహనదారులు, ఇటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇవాళ కూడా అలాంటి పరిస్థితి తలెత్తుతే ఏంటని భయపడిపోతున్నారు.

# 4 కోట్ల విలువ చేసే భూమిని ప్రభుత్వానికి రాసిచ్చిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

హైదరాబాద్ జూలై 19 వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తన ఉదార స్వభావాన్ని మరోసారి చాటుకున్నారు. తన చిన్నాయన మల్లారెడ్డి ఇచ్చిన భూమి మరియు అందులో నిర్మించిన భవనాన్ని వ్యవసాయ శాఖకు రాసిచ్చారు. యాచారం మండల కేంద్రంలోని 2 వేల గజాల భూమిని వ్యవసాయ శాఖ కు కేటాయిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి భూమికి సంబందించిన పత్రాలను అందించారు. ఆ భూమి విలువ బహిరంగ మార్కెట్లో 4 కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. నెలరోజుల క్రితమే రైతు కమిషన్ బృందం, వ్యవసాయ అధికారులు కలిసి యాచారం మండలంలో పర్యటించారు. ఆ సమయంలో కోదండరెడ్డి ప్రభుత్వానికి ఇవ్వాలనుకున్న భూమిని అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి తోపాటు మార్కెటింగ్ అధికారులకు చూపించారు. ప్రస్తుతం ఆ స్థలంలో రైతు మిత్ర కమ్యూనిటీ భవనం ఉంది. అందులో రైతులు వ్యవసాయ సామాగ్రి, ధాన్యం కొనుగోలు కేంద్రం, సీజన్ పంటలు నిలువ కోసం వాడుకుంటున్నారు. ఐతే ఇక ఆ స్థలాన్ని, ఆ స్థలంలో ఉన్న భవనాన్ని పూర్తిగా వ్యవసాయ శాఖకు రాసిస్తే.. రైతులకు మరింత మేలు జరుగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోదండరెడ్డి తెలిపారు. ఇవాళ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి ల కు ఈ విషయం చెప్పి స్థలానికి సంబంధించి పేపర్స్ ను అందజేశారు. అదేవిదంగా యాచారం మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ను ఏర్పాటుచేయాలని రైతు కమిషన్ కోరింది. దానికి సంబంధించి ప్రైవేట్ స్థలం యాచారం బస్టాండ్ కు అనుకొనే ఉన్నట్లు కమిషన్ బృందం.. మంత్రి కి వివరించారు. ఆ స్థలాన్ని సేకరించి మార్కెట్ను ఏర్పాటు చేయాలన్నారు. ఇక పలు అంశాలపై వ్యవసాయ మంత్రి తో కమిషన్ చర్చించింది. ఈ సమావేశంలో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్, కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, ఏవో హరి వెంకట ప్రసాద్ లున్నారు.

# అన్ని హామీలు అమలు చేస్తున్నాం మంత్రి నిమ్మల

విశాఖపట్నం ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు.ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు."మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది" అని నిమ్మల పేర్కొన్నారు.

## ఫిష్ వెంకట్ కు పలువురి నివాళులు

సికింద్రాబాద్ సినీ నటుడు ఫిష్ వెంకట్ మృతి చాలా బాధాకరమని మాజీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఫిష్ వెంకట్ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ లు అడ్డగుట్ట లోని వారి నివాసానికి వెళ్లి వెంకట్ పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెంకట్ మంచి నటుడు అని, అనేక చిత్రాలలో తన నటనతో ప్రేక్షకుల అభిమానం పొందారని అన్నారు. సినీ ఇండస్ట్రీలో ని అందరికి నాలుకలా ఉండేవాడని పేర్కొన్నారు.

## ఓఆర్ఆర్ బయటకు కాలుష్యకారక పరిశ్రమలు

హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శ్రీ రామకృష్ణారావు గారులతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను వెలుపల తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు.కాలుష్యకారక పరిశ్రమల తరలింపుకు స్పష్టమైన విధివిధానాలు, కాలపట్టిక రూపొందించాలని సూచించాం. హౌసింగ్ బోర్డు ఇళ్ల విక్రయాలు సామాన్యుల చేతికి అందేలా ఉండాలని దృష్టి సారించాం.

# నల్లగొండ జిల్లాలో ఏడుగురు ఎస్ఐలు బదిలీ

నల్గొండ జూలై 19 నల్లగొండ జిల్లాలో ఏడుగురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఐజీ ఉత్తర్వుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సంబంధిత ఎస్ఐలను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ముగ్గురు ఎస్ఐలను నల్లగొండ జిల్లాకు, నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న మరో ముగ్గురు ఎస్ఐలను, వీఆర్‌లో ఉన్న మరో ఎస్ఐని బదిలీ చేశారు. కనగల్ ఎస్ఐగా ఉన్న విష్ణుమూర్తిని, గట్టుప్పల్ ఎస్ఐగా ఉన్న వెంకట్‌రెడ్డిని సీసీఎస్‌కు, వీఆర్‌లో ఉన్న సీహెచ్ బాలకృష్ణను డిండి పోలీస్ స్టేషన్‌కు, డిండి ఎస్ఐ రాజును యాదాద్రి జిల్లాకు, ఇతర జిల్లాల నుండి వచ్చిన కె.రాజీవ్‌రెడ్డిని కనగల్‌కు, ఎం.సంజీవరెడ్డిని గట్టుప్పల్‌కు, నాగేంద్రబాబును నేరేడుగొమ్ముకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తెలుగు భాష అంతటా పరిఢవిల్లుతుంది మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు



హైదరాబాద్ జూలై 19 : ఆంగ్ల భాష గురించి గొప్పలు చెప్పుకుంటున్నా ఆ భాష మాట్లాడే వారు ఈనాటికీ అల్ప సంఖ్యాకులేనని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. గ్రామాలతో సహా తెలుగు అంతటా పరిఢవిల్లుతున్నదని చెప్పారు. శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో తెలుగు వర్సిటీ పూర్వ విసి, ప్రముఖ రచయిత ఆచార్య అనుమాండ్ల భూమయ్య రచించిన డా.సి నారాయణ రెడ్డి కథా కావ్య సమాలోచన గ్రంథావిష్కరణ సభ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. తెలుగు భాష గొప్పదనాన్నిఈ తరానికి పరిచయం చేయడానికి విరివిగా సాహిత్య కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రాచీన భాష అయిన తెలుగుకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉన్నదని ఆయన గుర్తు చేశారు. విదేశాలలో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రులు తెలుగు భాషను కాపాడుకుంటున్నారని ఆయన వివరించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో 25 ఏళ్ళ ప్రాయం నిండక ముందే డాక్టర్ సి .నారాయణ రెడ్డి నాగార్జునసాగరం,ఆ తర్వాత కర్పూర వసంత రాయలు, విశ్వనాథ నాయడు, రుతు చక్రం కథాత్మక గేయ కావ్యాలు వరుసగా రచించి సాహిత్య లోకంలో సుప్రసిద్ధులయ్యారని తెలిపారు. పరిశోధకుడు జీబీ శంకర్రావు గ్రంథాన్ని పరిచయం చేస్తూ కావ్యగతమైన సాహిత్య విశేషాలను విద్యార్థులకు సైతం సులభంగా అర్థమయ్యే విధంగా ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఈ గ్రంథాన్ని రచించారని తెలిపారు.అనుమాండ్ల భూమయ్య ఈ గ్రంథాన్ని శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డికి అంకితం ఇచ్చారు. వర ప్రసాద్ రెడ్డి పై రాసిన అంకిత పద్యాలను గానం చేశారు. నారాయణ రెడ్డితో అనుబంధం, భూమయ్య సాహితీ మూర్తిమత్వంపై గౌరవం వల్ల కృతిని స్వీకరించే అవకాశం తీసుకున్నానని వరప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సభను సమన్వయం చేశారు .ట్రస్టు కార్యదర్శి తొడుపునూరి నవీన్ పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామీ వ్రతం టికెట్ రుసుమును వెయ్యి రూపాయలకు

**× విద్యుత్ అంతరాయాల నివారణకు సొంతంగా రూ.20 కోట్ల విద్యుత్ ప్లాంట్**

**× సర్కిళ్ల లో ? 3.6 కోట్లతో ఐదు విగ్రహాలు**

**× యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో ఎస్. వెంకట్రావు కీలక నిర్ణయాలు**

యాదగిరిగుట్ట జూలై 19 శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విద్యుత్తు అవసరాల నిమిత్తం దాదాపు 20 కోట్ల రూపాయల అంచనా నాలుగు మెఘావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయదలచామని,సాంప్రదాయ ఇంధన వనరుల సంస్థ ఇప్పటికే ఈ డిపిఆర్ (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) ను పూర్తి చేసిందని ,వచ్చే బడ్జెట్లో దీనిని చేరుస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వానికి విన్న వించనున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ .వెంకట్రావు తెలిపారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏటా దేవస్థానానికి మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల విద్యుత్తు బిల్లు వస్తున్నప్పటికీ, తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. కరెంట్ పోయిన పది సెకండ్ల లో విద్యుత్ సరఫరా వచ్చే విధంగా ఆలోచిస్తున్నా మన్నారు. భక్తులలో మరింత ఆధ్యాత్మిక చింతన కలిగించే విధంగా దేవస్థానం పక్షాన " యాదగిరి ఆధ్యాత్మిక మాస పత్రిక" ,అదేవిధంగా టెలివిజన్ "భక్తి ఛానల్" ను ఏర్పాటు చేయనున్నా మన్నారు. ఈ విషయంలో డిపిఆర్ తయారీని ఒక కంపెనీకి ఇవ్వడం జరుగుతుందన్నారు .

**రూ. 3.6 కోట్లతో విగ్రహాలు**

కొండ కింద గిరి ప్రదక్షణ మార్గంలో వచ్చే ఐదు సర్కిళ్లలో ఏర్పాటు చేయదలచిన ఆంజనేయ స్వామి, గరుడ, రామానుజ ,ప్రహ్లాద, యాద ఋషి విగ్రహాల స్థాపనకు 3.6 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ఆయన వెల్లడించారు..ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించాల్సిందిగా దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు.

**సత్యనారాయణ స్వామీ వ్రతాల నిర్వహణ టికెట్ 1000 రూపాయలకు పెంపు**

దేవాలయానికి ఎదురుగా వాహన పూజల కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి ఎస్. వెంకట్రావు తెలిపారు. ప్రతినిత్యం దేవస్థానంలో భక్తులు జరిపించుకునే సత్యనారాయణ స్వామీ వ్రతాల నిర్వహణ టికెట్ రుసుమును ఎనిమిది వందల నుంచి వెయ్యి రూపాయలకు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు .ఈ పెంపుదల వలన వచ్చే 200 రూపాయల అదనపు ఆదాయాన్ని భక్తులకే తిరిగి ఖర్చు చేస్తామన్నారు. అంగవస్త్రము, ప్రసాదంతో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి ప్రతిమను అందజేయదల్చామన్నారు .

**భద్రతకు మరో 50 మంది సెక్యూరిటీ**

దేవస్థానం భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు ఈ సందర్భంగా తెలిపారు. మరో 50 మంది సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకునేందుకు పేరెన్నికగన్న ప్రైవేట్ భద్రత సంస్థల నుంచి ఒక సంవత్సరం కాల పరిమితికి టెండర్లు ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త శ్రీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

# సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ

గుంటూరు, జూలై 19: కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు.

## ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ రష్యా.. 300కు పైగా డ్రోన్‌లతో దాడి

నెద్య ఢిల్లీ జూలై 19 రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా రష్యా సైన్యం ఉక్రెయిన్‌పై 300కు పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో అనేక ఉక్రెయిన్‌లో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు తెలిసింది.

# జమ్మికుంట మినీ లేదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూలై 19** జమ్మికుంట మినీ లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు గౌరవ అధ్యక్షులుగా మొలుగూ రాజు, జన్న కొండయ్య అధ్యక్షులుగా రామంచ రాజారాం ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి గాదపాక భూమయ్య సముద్రాల రవి పులి వీరస్వామి సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన మంద రాధ మడిపల్లి లక్ష్మి ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్ కోశాధికారిగా చిట్యాల మొగిలి ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్ శనిగరపు సంపత్ మారెపల్లి ఎమ్మెలా కార్యవర్గ సభ్యులుగా మడి పల్లి రాజేంద్రప్రసాద్ సదిరపు రమేష్ ఇల్లందుల రాజేందర్ మారపల్లి శ్యామ్ రామంచ అనిల్ మారపల్లి శారద కుమ్మరి కల గుల్లి రామయ్య వడ్లూరి రమేష్ మొలుగురి శ్రీనివాస్ వడ్లూరు సతీష్ మొలుగు మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలి
## జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 19 :** ప్రతి ఒక్కరు విద్య ఆవశ్యకతను తెలుసుకోవాలని,దైనందిన జీవితంలో చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్ ఓపెన్ 10వ తరగతి,ఓపెన్ ఇంటర్మీడియట్ అవకాశాన్ని ప్రజలకు తెలియజేసి అడ్మిషన్లు చేయడంపై జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,టాస్ పరిశీలకులు విజయకృష్ణ, భగీరథ,ఎ.సి.జి.ఈ. దామోదర్, సెక్టోరియల్ అధికారి చౌదరి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ టాస్ ఓపెన్ 10వ తరగతి,ఇంటర్ అడ్మిషన్ చివరి తేదీని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, జిల్లా నుండి 2 వేల 500 మంది అడ్మిషన్ పొందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.బడి మధ్యలో మానివేసిన పిల్లలు,మహిళా సంఘాల సభ్యులు,వివిధ పనులు చేసుకునే వయోజనులకు చదువు ప్రాముఖ్యతను తెలిపి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి.పందు జనార్ధన్, బండ శాంకరి,సుమన్, మెప్మా టి.పి.ఎం.లు,ఓపెన్ స్కూల్ సెంటర్ సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర సైబర్ నిందితుడు అరెస్టు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 19 (ప్రజాబలం ప్రతినిధి)**క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ పేరుతో వాట్సప్ కి %ుూాఖ% లింక్ షేర్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడు అరెస్ట్. రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్స్,సిమ్ కార్డ్స్ సేకరణ,మోసాల అంతరం తిరిగి కొరియర్ ద్వారా పంపడం.నిందుతులకు గుర్తుతెలియని వ్యక్తుల నుండి రాపిడో ద్వారా ప్రతి లక్ష రూపాయలకు 2500 రూపాయల కమిషన్.దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 60 ఫిర్యాదులు , సుమారు 50 లక్షల రూపాయల మోసాలు.ఒక కారు,06 మొబైల్ ఫోన్స్ స్వాధీనం.వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ టీమ్,సిరిసిల్ల పట్టణ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.అరెస్టు చేయబడిన నిందితుడి వివరములు.1. మహమ్మద్ కలీం పాషా, తండ్రి మహమ్మద్ బాబు జానీ, 32 సం"లు ముస్లిం పని ప్రైవేట్ జాబ్ ము హౌస్ నంబర్ 26- 99 వెంకట్ రామ్ రెడ్డి నగర్ ,చింతల్ ,హైదరాబాద్.

లిపరారిలో ఉన్న నిందితుని వివరములు: 1 అంకిత్ పశ్చిమ బెంగాల్ లోని కోల్ కతాలో నివసిస్తున్నాడు.

2 రషీద్ హైదరాబాద్ లో నివసిస్తున్నాడు.

నేరము చేసిన విదానము:

హైదరాబాద్ లోని చింతల్,వెంకటరామిరెడ్డి నగర్ కు చెందిన మొహమ్మద్ కలీం పాషా, తండ్రి: బాబుజానీ అనునతడు తనకు పరిచయం ఉన్న హైదరాబాద్ కు చెందిన రషీద్ ఇద్దరు కూడా చెడు వ్యసనాలకు బానిసలు అయ్యి ఎలాగయినా తక్కువ సమయములో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో ఆన్లైన్ ద్వారా ప్రజలను సులువుగా మోసగించి డబ్బులు సంపాదించ వచ్చునే నిర్ణయించుకుని,రషీద్ కి పరిచయం ఉన్న అంకిత్ అనే వ్యక్తి వద్దకు 2025 సంవత్సరములోని ఫిబ్రవరి నెలలో ఇద్దరు కలసి కలకత్తాకు వెళ్లి ఆన్లైన్ ద్వారా ప్రజలను ఎలా మోసాగించాలో అడుగగా అంకిత్ వారికి ఆర్ బి ఎల్ క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొని కార్డు వచ్చిన తర్వాత యాక్టివేషన్ కొరకు చూస్తుంటారో వారి యొక్క పేర్లు, ఫోన్ నంబర్స్, క్రెడిట్ కార్డు నంబర్స్ మరియు పాన్ కార్డ్ నెంబర్ లను అంకిత్ వారిద్దరికీ వాట్సాప్ ద్వారా పంపిస్తానని,వాటితో క్రెడిట్ కార్డు కొరకు దరకాస్తు చేసుకొన్న వారితో క్రెడిట్ కార్డు కస్టమర్ కేర్ లాగా వీరిద్దరూ మాట్లాడి వారిని నమ్మించి మోసాలకు పాల్పడే వారు అందులో భాగంగా క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ కొరకు బాధితులతో మాట్లాడి వారికి అంకిత్ పంపిన ఏపీకే లింక్ ను పంపితే అట్టి ఏపీకే లింక్ క్లిక్ చేసినా లేదా ఇన్స్టాల్ చేసుకున్నా వారి ఫోన్ హాక్ అయ్యిన తదుపరి క్షనాలలో అంకిత్ వారి క్రెడిట్ కార్డులలో ఉన్న డబ్బులను %వ%-కామర్స్ ద్వారా కొనుగోళ్ళు జరిపి డబ్బులన్నీ కాజేసేవాడు.

అంకిత్ చెపినట్లు మహమ్మద్ కలిమ్, రసిద్ చేసినందుకు ప్రతి లక్ష రూపాయలకు 2,500/- చొప్పున రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వీరిద్దరికీ డబ్బులు పంపించేవారు.

అంకిత్ కేవలం వీరితో వాట్సాప్ ద్వారా మాత్రమె మాట్లాడుతూ క్రెడిట్ కార్డు దారుల వివరాలను పంపుతూ, వీరిద్దరూ రాపిడో కొరియర్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా మొబైల్ ఫోన్ సిమ్ , ప్రతి 10 రోజులకు ఒకసారి పంపుతూ, పాత మొబైల్ ఫోన్ సిమ్ తిరిగి రాపిడో కొరియర్ ద్వారా వెనక్కి తీసుకునే వాడు.ఈక్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ అనే వ్యక్తి వీరి చేతిలో మోసపోగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సిరిసిల్ల పట్టణ పోలీసులు జిల్లా సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, గంగరెడ్డి, కిట్టు, మహేష్ ఆధ్వర్యంలో టీమ్ ఏర్పటు చేసి సాంకేతికత ఆధారంగా ఈ రోజు హైదరాబాద్ లో పట్టుకోవడం జరిగిందని మిగితా ఇద్దరు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుదన్నారు.అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సైబర్ టీమ్ గంగరెడ్డి,కిట్టు, మహేష్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# ఈ నెల 23న మినీ జాబ్ మేళా
## జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 19 :** జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10.30 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మినీ జాబ్స్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.టాటా స్ట్రైవ్ (25 పోస్టులు-హైదరాబాద్ లో), ఎల్టి ఫైనాన్స్ (20పోస్టులు-మంచిర్యాలలో), ఆర్.బి.ఎల్. బ్యాంక్ (50 పోస్టులు - హైదరాబాద్ లో),హెచ్.డి.బి. ఫైనాన్షియల్ సర్వీసెస్(50పోస్టులు-హైదరాబాద్ లో),పాక్స్ వే(15పోస్టులు -హైదరాబాద్ లో),హాప్పీ మొబైల్స్(20పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో),సీతారాం స్పిన్నర్స్ ప్రై.లి.(100 పోస్టులు-మేడ్చల్ లో),బిగ్-సిమొబైల్స్(10పోస్టులు-మంచిర్యాల,కరీంనగర్, వరంగల్ లలో) సంస్థలలో అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా వివిధ విభాగాలలో పోస్టులు భర్తీ చేయడం 2,2 9502786438,7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి
## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు...



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలను ప్రతినిధి జూలై 18** జమ్మికుంట శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో నేడు మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశం జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత మహిళలు వినియోగించు కోవాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానచార్యులు డింగరి హరికృష్ణమాచార్యులు తెలిపారు.

(గర్భాశయ ముఖద్వారం మరియు రొమ్ము క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు చేయబడును) వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికాస్ కో ఆర్డినేటర్స్. ముక్క శివకుమార్ బచ్చు వీరలింగం అంతం రాజిరెడ్డి పుల్లూరి ప్రభాకర్ రావ్ వికాస తరంగిణి సభ్యులు పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్,ఎలవేణి సమ్మయ్య మహిళలు కర్ర రజిత,తిరుమల, ఆశా జ్యోతి, పావని,మరియు భవాని పాల్గొన్నారు.

# పటిష్ట భద్రత.. నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటు..
## బాలానగర్ సీఐ నర్సింహా రాజు




**కూకట్పల్లి (ప్రజాబలం) జులై 19** :నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరీనగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు.ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు.ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇఫ్తాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,జూలై 19 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల పట్టణం నెహ్రూనగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రొజెక్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు రామోజు వేణు, కనుకుంట్ల మధు మాట్లాడారు. పాఠశాలలోని అన్ని సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.గణేష్ మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులు అందించిన ప్రొజెక్టర్ విద్యార్థులకు డిజిటల్ తరగతుల నిర్వహణ కొరకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, లావణ్య, ప్రవళిక చందన తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలి
## పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

నల్లగొండ జూలై 19 జాతీయ రహదారి 565 పానగల్లు నుండి సాగర్ రోడ్డు వరకు భూములు కోల్పోతున్న బాధితులకు నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని శనివారం భూ నిర్వాసితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షుడు సయ్యద్ హాశం, కో కన్వీనర్లు దోనాల నాగార్జున రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులను అడ్డుకున్నారు. సుమారు రెండు వందల మంది బాధితులు గిరకబాయిగూడెం హౌసింగ్ బోర్డు మధ్యలో జాతీయ రహదారి 565 కాంట్రాక్టర్ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లి వాహనాలు బయటకు రాకుండా అడ్డుకుని నిరసన తెలిపారు. తమకు న్యాయం జరిగేంత వరకు పనులు నిలిపివేయాలని నినాదాలు చేశారు. క్యాంప్ కార్యాలయ మేనేజర్ సత్యం అందోళన విరమించాలని బాధితులను కోరారు. నష్ట పరిహారం తమ పరిధిలోనిది కాదని చెబుతూ వారితో చర్చలు జరిపారు.సుమారు 14 కిలోమీటర్ల బైపాస్ రోడ్డులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పూర్తి నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే రోడ్డు పనులు ప్రారంభించాలని బాధితులు కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ హామీ మేరకు సుమారు 1,250 మంది నిర్వాసితులు ఉన్నట్లు గుర్తించారని, వారందరికి నష్ట పరిహారం సంతృప్తికరంగా అందేవరకు రోడ్డు పనులు నిలిపివేయాలన్నారు. బాధితులందరికీ నష్ట పరిహారం అందిన తర్వాతే రోడ్డు నిర్మాణం ప్రారంభిస్తామని, అంతవరకు ఏ ఒక్క రైతు భూమిలో కూడా రోడ్డు వేయమని మేనేజర్ సత్యం హామీ ఇవ్వడంతో అందోళన విరమించారు.

## రైతులకు తప్పని నీటి కష్టాలు

## కండ్ల ముందు నుంచి నీరు వెళుతున్న చుక్క నీరు రాని పరిస్థితి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ( జులై 19 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** వర్షాకాలం మొదలై 45 రోజులు కావస్తున్న, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు, ఫలితంగా రైతులు వ్యవసాయ బోర్ల వద్దనే నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు, ఫలితంగా చెరువులు కుంటల కింద ఉన్న ఆయకట్టు రైతులు మాత్రం, సింగూరు కాల్వ జలాల కోసం ఎదురుచూస్తున్నారు, దీంతో గురువారం మధ్యాహ్నం, మంత్రి దామోదర్ రాజనర్సింహ, సింగూర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు, కానీ మండల కేంద్రమైన పుల్కల్ కు వచ్చే ప్రధాన పిల్ల కాలువ వద్ద, ఇటీవల మెయిన్ కాల్వలోని, జంగల్ కటింగ్ చేసే సమయంలో, మోడల్ స్కూల్ కు సంబంధించిన డ్రైనేజీ నీళ్లు, కెనాల్ లోకి రాకుండా భారీ ఎత్తున మట్టిని వేశారు, కానీ పనులు ఆపేసి వెళ్లిపోయిన, కాల్వకు అడ్డుగా వేసిన మట్టిని మాత్రం తొలగించలేదు, అయితే గురువారం మంత్రి, నీటిని వదిలినప్పటికీ, పుల్కల్ వైపు ఉన్న కాల్వకు మాత్రం చుక్కనీరు రాలేదు, దీన్ని గమనించిన కొందరు రైతులు మాత్రం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్వకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించే పని చేశారు, ఫలితంగా సన్నగా నీళ్లు వచ్చిన ప్రయోజనం లేకుండా పోయింది, అధికారులు వెంటనే స్పందించి, కాలువకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించాలని, అధికారులను కోరారు, ఈ విషయంపై ఇరిగేషన్ అధికారి ఏ.ఈ,మహిపాల్ ను, వివరణ కోరగా, ఇప్పటివరకు ఈ విషయం తన దృష్టికి రాలేదని, ప్రస్తుతం వదిలిన నీరు ప్రధాన కాలువల ద్వారా చివరి వరకు వెళ్తుందా లేదా అన్నది పరిశీలిస్తున్నామని, ఆ తర్వాత డిష్టిబ్యూటర్ కాలువలను పరిశీలించి, సమస్య రాకుండా చూస్తామని తెలిపారు, మోడల్ స్కూల్ వద్ద పుల్కల్ కు వచ్చే కాలువకు అడ్డుగా ఉన్న మట్టిని, తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...

## ఈసోజీపేటలో అంగరంగ వైభవంగా బోనాలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జులై 19 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : అందోల్ నియోజకవర్గం లోని ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోగల ఇసోజీపేటలో,తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీక అయినా ఆషాడ మాసం బోనాల పర్వదినం సందర్భంగా ఇసోజీపేట, గ్రామంలో కనుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా,పోచమ్మ,ఎల్లమ్మ, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇసోజీపేట గ్రామంలో పోచమ్మ తల్లి దీవెనలతో, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, పాడిపంటలతో గ్రామంలోని అన్ని కుటుంబాలు సమృద్ధిగా ఉండాలని, ఈ ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటామని, మాజీ సర్పంచ్ సాకలి ఎల్లయ్య, అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆషాడ మాసానికి ఆది దేవత చండీమాత, అని దీనిని చండి , మాసం గా పిలుస్తారని, ప్రకృతిని ప్రత్యక్ష దైవంగా ఆచరించడం మన సాంప్రదాయమని, ఆదిశక్తి, వైభవ విలాసానికి, ఆషాడమాసం సాంకేతమని, దేహిమహాతత్రం పేర్కొంది, ఆదిశక్తి నుంచి విస్తరించిన రూపాలే గ్రామ దేవతలని, 1864,లో ప్రారంభించిన ఈ బోనాల పండుగ, ఇప్పటివరకు జరుగుతుందని, గోల్కొండ జగదాంబ, ఆలయంలో మొదలై బల్కంపేట ఎల్లమ్మ, లాల్ దర్వాజా, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, అమ్మవారితో బోనాల పండుగ ముగుస్తుందని, అన్నారు, గ్రామంలోని మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి, బోనాలు ఎత్తుకొని, డప్పు చప్పులతో డోలు వాయిద్యాలతో ఆటపాటలతో అంగరంగ వైభవంగా ఈ యొక్క బోనాలను అమ్మవారికి సమర్పించడం జరిగింది.....

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ



**కూకట్పల్లి (ప్రజబలం) జులై 19:**కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ కి కి చెందిన రాచూరి సంధ్యారాణి,రాచూరి విజయకుమార్ 59,000 చెక్కు, అల్లాపూర్ కి చెందిన చంద్రమౌళి, లేట్ కే సంగప్ప 50,000, చెక్కులు మంజూరైనవి.కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,09,000 రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆలయ ఆధునీకరణ పనులపై రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమీక్ష సమావేశం.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 19 :** ఇట్టి సమావేశానికి హాజరైన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, గిరిజన సాంస్కృతిక శాఖ అధికారులు, ఆలయ పూజారులు, నిపుణులు.

పూజారుల కోరిక మేరకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఆధునీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం.

ఆదివాసీ గిరిజన సంస్కృతి, సమ్మక్క సారలమ్మ ల తెగువ ఉట్టిపడేలా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయం.

అమ్మల గద్దెల్లో ఎలాంటి మార్పులు చేయకుండా ఆలయ పరిసరాల్లో ఆధునీకరణ పనులు.

పూజారుల విశ్రాంతి గదులు, అత్యవసర సేవలు, భద్రత, వైద్య సిబ్బంది, మీడియా కోసం అదనపు వసతులు కల్పించేలా ప్రతిపాదనలు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాము

## జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 19 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండలం దేవునూర్ గ్రామంలో, శుక్రవారం బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య, పరిశీలించారు, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు, లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు, ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే, అంత త్వరగా లబ్ధిదారులకు బిల్లులు అందిస్తామని తెలిపారు, స్వయం సహాయక బృందాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయ అని అధికారులను అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో, స్పష్టమైన ప్రగతి కనిపించేలా, అధికారులు కృషి చేయాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో, నిర్మాణం పనులు పూర్తి చేయడంలో, జిల్లాను అగ్రగామిగా నిలపాలని అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు....

## మహిళ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుంది

### మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు




**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) జూలై 19 :** శనివారం సంగెం మండల కేంద్రంలోని శాంతి మండల మహిళా సమైక్య భవనం యందు శాంతి మండల మహిళా సమైక్య భవనము మొదటి అంతస్తులో అదనపు గదుల నిర్మాణమునకు (8లక్షల ఎంపీ గారి నిధులతో) వరంగల్ ఎంపీ కడియం కావ్య గారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ గారు శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళలు ఆర్థికంగా ఎదిగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారులి. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారులి.పరకాల నియోజకవర్గంలోని



మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు సంగెం మహిళా సమాఖ్యకు బస్ ను కొనుగోలు చేయడం ద్వారా నెలకు సుమారు 70వేల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని, నిధులు లేకున్నా ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు

## రాక రాక వొచ్చిన వర్షాలు - రాక పోకల ఇబ్బందులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్/న్యాల్కల్ మండలంలోని చాల్కి గ్రామం నుండి చీకుర్తి, హుస్సేన్గర్ మూర్తుజపూర్, కాకి జన్వాడ,బీదర్ వెళ్లే ప్రధాన రహదారిపై నేటి వర్ష బీభత్సంతో రోడ్డుపై నుండి సుమారుగా 50 మీటర్ల వరకు నీరు ప్రవహిస్తూ ఉంది గతంలో కూడా ఈ చాల్కి సౌటవాగు లో అమీరాబాద్ గ్రామానికి చెందిన యువకుడు ఇటువంటి దాటిలో రాత్రిలో గమనించకపోవడం మూలంగా చనిపోయి వాళ్ళ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచిన విషయం మనందరికీ తెలిసినదే కావున ప్రజా ప్రతినిధులు తొందరగా స్పందించి అక్కడ ఒక పెద్ద బ్రిడ్జ్ అదేవిధంగా చీకుర్తి గ్రామ సమీపంలో కూడా ఒక పెద్ద బ్రిడ్జి ను ఏర్పాటు చేయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది. ప్రజాసేవలో పరితపించే నాయకులు ఒకసారి ఆలోచన చేసి దానికనిగుణంగా అధికారులు కూడా ప్రతిపాదనలు పంపించి బ్రిడ్జిలను స్యాంగ్శన్ చేయవలసిన అవసరం ఉంది,పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ వెంటనే స్పంచించాలి ఇక ముందు ఎలాంటి ప్రాణ నష్టం కాకుండా ఆ పరిసర ప్రాంతాల్లో పొలాల్లోని విలువైనటువంటి పంటలను నష్టపోకుండా రైతులని ప్రజల్ని కాపాడవలసినటువంటి బాధ్యత మన స్థానిక పార్లమెంట్ సభ్యులపై ఉంది వారు తమ నిధులలో నుండి డబ్బులు కేటాయించి తొందరగా ఈ బ్రిడ్జిలను పూర్తి చేయవలని స్థానికులు వెల్లడించారు

# నేడు బురదగూడెంలో మహంకాళి బోనాల జాతర

## ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ భవాని



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 19 :** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి బుర్రగూడెంలోని త్రిశక్తి అష్టలక్ష్మి మరియు కామాఖ్య దేవి ఆలయంలో ఆదివారం బోనాల జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొని బోనాలను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు సతీష్ భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మందమర్రి కామాఖ్య ఆలయంలో మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ బోనాల జాతరకు ప్రతి ఇంటి నుండి బోనాలతో రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చకులు సతీష్ భవాని తెలిపారు.

# సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ భేష్...

**వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పి.**

**పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్, సిబ్బంది పని తీరు బాగుంది.**

**జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం నాడు సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ పట్టణ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది పరేడ్‌ను పర్యావేక్షించి, స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశుభ్రత,సిబ్బంది బ్యారక్స్ ను పరిశీలించారు,సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి,వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు,అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రతి రికార్డును ఆన్లైన్ నందు అప్డేట్ చేయాలని, వర్టికల్ వారిగా రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల యొక్క వివరాలను పొందుపరచాలన్నారు,ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్,టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్,సిఇఐఆర్ పోర్టల్,పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు,స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండిగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు,సైబర్ నేరాల గురించి, వివిధ స్కూల్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు,విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలని అన్నారు,బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాని, అదేవిధంగా డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని, సూచించారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి రికార్డులలో నమోదు చేసుకోవాలని సుచించారు,సిబ్బందికి డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా నైన ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవోచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఇన్స్పెక్టర్ రమేష్ మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు,ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సిసి విజయ్ పవార్ ఉన్నారు.




# వేములవాడ తాసిల్దార్ కార్యాలయం ఎదుట దంపతుల భిక్షాటన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ తాసిల్దార్ కార్యాలయం ఎదుట దంపతులు భిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తాళ్లపల్లి మమత - అక్షయ దంపతులు గత మూడు నెలలుగా కొత్త రేషన్ కార్డు కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తమ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో ఈ విధంగా భిక్షాటనకు దిగినట్లు తెలిపారు.

తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం పై వారు ఆవేదన వ్యక్తం చేసిన తీరు, కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి, ఓపిక నశించి మీడియా ద్వారా మా సమస్య తెలియజేయడానికి వచ్చామన్నారు. విలేకరులు విషయాన్ని తాసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లిన తర్వాత మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనితో దంపతులు మీడియా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడ లో ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.

## ఎస్ఎఫ్ఐ డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమని సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ) డిమాండ్ చేసింది. కళాశాలలలో అసమర్థమైన మౌలిక సదుపాయాలు, శిధిలమైన వాష్ రూమ్ లో, లైబ్రరీ గది, కూలిపోతున్న గదులు, కూర్చునే బెంచీలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలు విద్యార్థుల, విద్యా ప్రమాణాలను, ఆరోగ్యాన్ని మరియు సురక్షిత వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయి.

ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సంజన డిమాండ్ చేశారు. వాష్ రూమ్ లు, లైబ్రరీకి ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేయాలని, శిధిలమైన బెంచీలను తొలగించి, కొత్త వాటిని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా విస్మరిస్తే విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కన్వీనర్ సంజన, వేములవాడ మండల అధ్యక్ష, కార్యదర్శులు సాయి భరత్, శివ, నాయకులు ప్రభాస్, బన్నీ, రాకేష్, శివ, హేమంత్, మహేష్, చందు, అశ్విని, అఖిల, గాయత్రి, హన్సిక, రేణుక, సింధు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణకు డిమాండ్.

## ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రోజున ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ ను ఆయన కార్యాలయంలో వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఆస్పత్రిలో జరిగిన అక్రమాలు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులకు తలెత్తిన ఇబ్బందులు, మౌలిక సదుపాయాల లోపాలు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, పేద రోగులను నష్టపెట్టే విధంగా కొనసాగిన అవినీతి వ్యవహారాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కమిషనర్ ఫిర్యాదు స్వీకరించి, సమగ్ర విచారణకు హామీ ఇచ్చినట్లు కనికరపు రాకేష్ పేర్కొన్నారు.

# శాతరాజు పల్లి లో పత్తి, వరి పొలాల పరిశీలన,-

## రైతులకు పలు సూచనలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** శనివారం రోజున వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాతరాజు పల్లి గ్రామంలో పత్తి మరియు వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి పరిశీలించడం అయింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. వరి నారుమడిలో ఇనుప దాతు లోపం ఉన్నట్లు గుర్తించబడింది. దీని నివారణకు అన్నబేది (1 గ్రాము / పేరు) ఎకరానికి వాడాలని అధికారులు సూచనలు చేశారు. అలాగే వరిలో కాండం తోలుచు పురుగు సమస్యను కూడా గమనించి, దీని నివారణకు క్రోరాంత్రా నీలి ప్రోల్ గుళికలు(4 కిలోలు/ ఎకరం) తల్లి నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగులు ప్రబలినట్లు గమనించి, రైతులకు ఏసి పెట్ (1.5 గ్రాములు/ లీటర్ నీటికి ) కలిపి స్ప్రే చేయాలని సూచనలు ఇచ్చారు.

వ్యవసాయ అధికారులు రైతులకు సముచితమైన సమాచారం అందిస్తూ, త్వరితగతిన నివారణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లు దగ్ధం బాధిత కుటుంబానికి ఇందిరమ్మ గృహ నివాసం ప్రోసిడింగ్ పత్రం అందజేత.

## ఆనంద భాష్పాలు కార్చిన బాధిత కుటుంబ సభ్యులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కరెంటు షార్ట్ సర్క్యూట్తో ఇటీవల గృహ నివాసం పూర్తిగా దగ్ధమై దిక్కు తోచని స్థితిలో పడి ఉన్న బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది. వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన గొర్రె రాజవ్వ - మైసయ్య దంపతుల ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే ప్రభుత్వం నుండి తక్షణ సహాయం కింద 60 వేల రూపాయలను అందజేయడం జరిగింది. సొంత ఖర్చులతో నిత్యవసర సరుకులు, కుటుంబానికి సరిపడా బట్టలు అందించడం జరిగింది. ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు శనివారం రోజున మంజూరైన గృహ నివాస ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా వెళ్లి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్ల గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేక స్రవంతి-హరి నందన్ రెడ్డి, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిలుక ప్రభాకర్, చిలుక భూమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర.

## నేడే మహంకాళి అమ్మవారికి బోనాలు.
## భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ పిలుపు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఉజ్జయిని మహంకాళి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం రోజున శాకాంబరి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు మహంకాళి ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 20వ తేదీ ఆదివారం రోజున మహంకాళి అమ్మవారి అవతారంలో దర్శనమిస్తారని, ఆదివారం అమ్మవారికి ఘనంగా బోనాలు మొక్కులు చెల్లించి సాయంత్రం గొర్రెపోతులు ఫలహార బండి, పోతురాజుల విన్యాసాలతో, మహిళా కళాకారులతో, డప్పు చప్పుళ్ళ మధ్య వేములవాడ పట్టణ పురవీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర జరుపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, ఉజ్జయిని మహంకాళి ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# వేములవాడ అర్బన్ మండల ఎంఈఓ గా సదానందం నియామకం.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండల విద్యాధికారిగా కోనాయపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి. సదానందంను నియమిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సదానందం కు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. అంకితభావంతో పని చేసే విద్యార్థుల, విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# రత్న పేట గ్రామం సమస్యలకు నిలయం.
# రహదారి సక్రమంగా లేక గ్రామస్తుల అవస్థలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** బోయినపల్లి మండలం లోని రత్నంపేట గ్రామం సమస్యలకు నిలయంగా నిలిచింది. గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, నేటికీ స్పందన కనిపించకపోవడం పట్ల గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

సుమారు 30 సంవత్సరాల క్రితం గ్రామములో రోడ్డు ప్రక్కన కల్వర్టు నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు ఊరికి అడ్డంకి లేకుండా పారేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కొంతమంది గ్రామ వ్యక్తులు స్వప్రయోజనాల కోసం ఆ కల్వర్టును మూసివేయడంతో, వర్షాకాలంలో నీరు ఎటు వెళ్లలేక రోడ్డుపై నిలవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వర్షం పడిన ప్రతిసారి నీరు కిందకు వెళ్లక రోడ్డుపై నిలిచిపోవడంతో స్కూల్ పిల్లలు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అయినప్పటికీ సంబంధిత గ్రామ కార్యదర్శి స్పందించకుండా జాప్యం చేస్తుండడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల తరఫున మండల సిపిఎం పార్టీ చెందిన గురజాల శ్రీధర్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ తక్షణమే గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ఆదేశించాలని ప్రత్యేక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి ఆధ్యాపకులకు అవకాశం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సదాశివపేట యందు అతిధి ఆధ్యాపకులుగా బోధన కొరకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి, కంప్యూటర్ సైన్స్-1,ఇంగ్లీష్-1,కామర్స్- 1,పొలిటికల్ సైన్స్-1,రసాయనశాస్త్రం- 1,జువాలజీ-1,పై సబ్జెక్టులలో బోధన కొరకు పిజి-నెట్/సెట్/పి హెచ్ డి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.బంగ్లా భారతి గారు తెలపడం జరిగింది. అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ: 23/07/2025- అనగా బుధవారం రోజు సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో ఇవ్వగలరని తెలియజేశారు. అతిథి అధ్యాపకులుగా దరఖాస్తులు కళాశాలలో ఇచ్చినటువంటి వారు తేదీ: 24/07/2025 రోజున తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డెమో మరియు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి రావాలని వారు సూచించారు.

# స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, అధికారులను సిబ్బందిని అభినందించిన సిడిఎంఏ




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 19**రాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటిపన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఎంఏ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య



**పరకాల నియోజకవర్గం ప్రతినిధి (ప్రజాబలం) జులై 19** : గీసుకొండ మండలం, కొనై మాకులలో ప్రగతి మండల సమైక్య భవనానికి యంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారులి

అనంతరం సంగెం మండల కేంద్రంలో శాంతి మండల సమైక్య భవనానికి 8 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.లి

మహిళల ఆర్థికాభివృద్ధితోనే దేశ ప్రగతిలి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.లి

అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా మహిళలకే ఉంది

గత ప్రభుత్వ మహిళ సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదు

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

మహిళలకు ఎంతో ఉపయోగ కరమైన శానిటరీ నాప్కిన్స్ తయారీ పై దృష్టి సారించాలి

ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య గారు మాట్లాడుతూ..... మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగితేనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ప్రజాప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్టు వివరించారు. గత ప్రభుత్వ మహిళ సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తిలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని మైక్రోఎంటప్రైజేషన్, మహిళ శక్తి స్టిచింగ్ సెంటర్స్, ఇవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు, సోలర్ పవర్‌ప్లాంట్‌లు, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం, వడ్డీ లేని రుణాలను మంజూరు చేశామన్నారు. మహిళలు అనుకుంటే సాధించ లేనిది ఏమీ లేదని అన్నారు. దుస్తుల తయారితో పాటు ప్రాధానంగా మహిళలకు ఎంతో ఉపయోగ కరమైన శానిటరీ నాప్కిన్స్ తయారీ పై దృష్టి సారించాలన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదన్నారు. నేటి సమాజంలో ఎంతోమంది స్త్రీలు పారిశ్రామిక, ఆర్థిక, విద్యా వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామమని వెల్లడించారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా మహిళలకే ఉందన్నారు. గతంలో బ్యాంకులు డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు భయపడేవని, నేడు మంజూరుకు ఆసక్తి చూపుతున్నాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా రెండవ రోజు వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా



**కూకట్పల్లి (ప్రజాబలం ) జులై 19:**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక తర్వాత గుడులు,బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 19:** మందమర్రి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రత్యేక అధికారి బి. సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో సిఇసి ఉర్దూ మీడియం సీట్లు ఖాళీగా ఉన్నాయని ఉర్దూ మీడియం చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. సోమవారం నాడు కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వివరాలకు 8008978 234 కి సంప్రదించాలన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com